



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 223 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 19 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 223 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 19 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## థాంక్యూ వెరీ మచ్ రామ్మోహన్ నాయుడు

- ఇటీవల విశాఖ నుంచి విమాన సర్వీసులపై గంటా అసంతృప్తి
- అమరావతి వెళ్లాలంటే హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి వస్తోందని వ్యాఖ్యలు
- నెల రోజుల్లోపు విమాన సర్వీసులు పునరుద్ధరిస్తామన్న కేంద్రమంత్రి రామ్మోహన్
- రామ్మోహన్ ప్రకటనపై గంటా హర్షం



వివరాలు 2లో..

## రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలి



- గుంటూరులోని రియలెస్టేట్ వెంచర్ లో రతన్ టాటా విగ్రహాన్ని ఆవిష్కరించిన రఘురామ
- రతన్ టాటా గొప్ప మానవతావాది అని కొనియాడిన డిప్యూటీ స్పీకర్
- ఆయనకు భారతరత్న ఇవ్వాలని నాలుగేళ్ల క్రితమే మోదీకి లేఖ రాశానని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటాను అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో గౌరవించాలని ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కోరారు. గుంటూరులోని ఓ రియలెస్టేట్ సంస్థ

వివరాలు 2లో..

## ఇలాంటివి మరో 100 కేసులు పెట్టినా భయపడను

- టీటీడీ గోశాలలో ఆవులు చనిపోయాయని తప్పుడు ప్రచారం చేశారంటూ భూమనపై కేసు
- విద్యార్థి దశ నుంచే పోరాటాలు చేశానన్న భూమన
- ఏ తప్పు జరిగినా ప్రశ్నిస్తూనే ఉంటానని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:టీటీడీ గోశాలలో వందకు పైగా గోవులు చనిపోయాయని అసత్య ప్రచారం చేశారంటూ వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డిపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. బీజేపీ నేత, టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో భూమన మాట్లాడుతూ... ఒక్క కేసు కాదు, ఇలాంటివి మరో 100 కేసులు పెట్టుకున్నా తాను భయపడనని అన్నారు. వ్యక్తిగత దాడులు, వ్యక్తిత్వ హననాలు చేస్తే భయపడతాం అనుకుంటే అది మీ భ్రమ మాత్రమేనని చెప్పారు. మీ తప్పులను ఎత్తి చూపుతూనే ఉంటానని... ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నిస్తూనే ఉంటానని అన్నారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మీరు పెట్టే కేసుల వల్ల తాను ధర్మం వైపు నిలబడకపోవడం అనేది జరగదని భూమన అన్నారు. విద్యార్థి దశ నుంచే పోరాటాలు చేశానని...

వివరాలు 2లో..

## 'స్వచ్ఛ ఆంధ్ర' ఏప్రిల్ నెల థీమ్ ను వెల్లడించిన సీఎం చంద్రబాబు

- ప్రతి నెల 3వ శనివారం ఏపీలో స్వచ్ఛ ఆంధ్ర
- ఒక్కో నెల ఒక్కో థీమ్
- ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్



పెన్ పవర్ డెస్క్:ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ప్రతి నెల 3వ శనివారం రోజున రాష్ట్రవ్యాప్తంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందుకోసం వివిధ థీమ్ లను అనుసరిస్తున్నారు. ఏప్రిల్ నెల థీమ్ ను తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. "స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం ప్రతి నెలా 3వ శని వారం నాడు జరుపుకుంటున్నాం. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివం తంగా

వివరాలు 2లో..

# ఇదే అసలు సిసలైన మన భారతీయ ఆత్మ

- భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు
- స్వాగతించిన పవన్ కల్యాణ్
- భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని వెల్లడి
- మన ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధృవీకరణ అవసరం లేదని వివరణ



పెన్ పవర్ డెస్క్:భారతదేశపు అమూల్యమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి అంతర్జాతీయ స్థాయిలో లభిస్తున్న గౌరవం పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ప్రశంసలు తెలిపారు. యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రాని చోటు దక్కడాన్ని ఆయన స్వాగతించారు. ఈ సందర్భంగా భారతదేశ సంస్కృతి గొప్పదనాన్ని, సనాతన ధర్మం ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని, దేశ సంస్కృతే దాని అసలు సిసలు ఆత్మ వంటిదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శ్రీమద్ భగవద్గీతలోని శ్రీకృష్ణుని బోధనల నుంచి భరతముని నాట్యశాస్త్రం వరకు మన నాగరికత ప్రపంచానికి మార్గనిర్దేశం చేసిందని ఆయన గుర్తుచేశారు. ఈ ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధ్రువీకరణ అవసరం లేనప్పటికీ, యునెస్కో వంటి అంతర్జాతీయ సంస్థల గుర్తింపు మన సమిష్టి విశ్వాసా న్ని, నమ్మకాలను మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నిబద్ధత వల్లే భారత ఆధ్యాత్మిక, సాంస్కృతిక సారాంశానికి ప్రపంచ వేదికపై తగిన గౌరవం లభిస్తోందని పవన్ కళ్యాణ్ కొనియాడారు. వారి నాయకత్వంలో భారతదేశపు గొప్పతనం అంతర్జాతీయంగా గుర్తింపు పొందుతోందని ఆయన తెలిపారు. భారతీయ కీర్తి ప్రతిష్టలను, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, భావి తరాలకు అందించేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## కర్ణాటకలో ఘోర రోడ్డుప్రమాదం... నలుగురు ఏపీ వాసుల దుర్మరణం!

పెన్ పవర్ డెస్క్:కర్ణాటకలో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో నలుగురు ఏపీ వాసులు దుర్మరణం చెందారు. వంతెన గోడను వాహనం బలంగా ఢీకొట్టడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు.

వివరాలు 2లో..




## ఛత్తీస్‌గఢ్‌లో 22 మంది మావోయిస్టుల లొంగుబాటు

- సీఆర్పీఎఫ్ అధికారుల ఎదుట లొంగిపోయిన నక్సలైట్లు
- లొంగిపోయిన వారిలో 9 మంది మహిళలు
- 12 మందిపై రూ.40 లక్షల రివార్డు ఉన్నట్లు వెల్లడి




పెన్ పవర్ డెస్క్:ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో 22 మంది మావోయి స్టులు సీఆర్పీఎఫ్ అధికారుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిలో 12 మందిపై రూ. 40 లక్షల రివార్డు ఉందని సుక్మా పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ వెల్లడించారు. వీరంతా పలు హింసాత్మక, విధ్వంసకర ఘటనల్లో పాల్గొన్నట్లు తెలిపారు.లొంగిపోయిన వారిలో మావోయిస్టు మిలిటరీ డిప్యూటీ కమాండర్ ముచాకి జోగా, అతని భార్య, స్క్వాడ్ సభ్యురాలు ముచాకీ జోగి ఉన్నారని తెలిపారు. వీరిపై రూ. 8 లక్షల రివార్డు ఉంది. మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యులు దేవే, దుధి భుద్రాలపై ఒక్కొక్కరిపై రూ. 5 లక్షల రివార్డు ఉందని తెలిపారు.మరో ఏడుగురిపై రూ. 2 లక్షల రివార్డు, ఒకరిపై రూ.50 వేల రివార్డు ఉందని వెల్లడించారు. వీరందరికీ ఒక్కొక్కరికి

వివరాలు 2లో..

## సిట్ విచారణ అనంతరం విజయసాయి రెడ్డి ప్రెస్ మీట్... కీలక విషయాలు వెల్లడి!

- విజయసాయిని 3 గంటల పాటు విచారించిన సిట్
- తనను నాలుగు ప్రశ్నలు అడిగారన్న విజయసాయి
- రెండు కంపెనీలకు రుణం ఇప్పించానని చెప్పానని వెల్లడి
- లిక్కర్ స్కామ్ లో బిగ్ బాస్ ఎవరనేది రాజ్ కసిరెడ్డినే అడగాలన్న విజయసాయి
- ఎంపీ పదవి కావాలని తాను ఎప్పుడూ అడగలేదని వ్యాఖ్య

వివరాలు 2లో..



## కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి డుమ్మా కొట్టిన రాజాసింగ్!



- హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికపై కిషన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం
- హైదరాబాద్ లో ఏకైక బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ గైర్హాజరు
- కొంత కాలంగా కిషన్ రెడ్డికి, రాజాసింగ్ కు మధ్య విభేదాలు!

పెన్ పవర్ డెస్క్:పరిస్థితులు చూస్తుంటే బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి, ఎమ్మెల్యే రాజాసింగ్ కు మధ్య దూరం పెరుగుతున్నట్టే కనిపిస్తోంది. తాజాగా బీజేపీలో అసంతృప్తి మరోసారి బయటపడింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికపై జరిగిన సమావేశానికి రాజాసింగ్ డుమ్మా కొట్టారు.

వివరాలు 2లో..

## వైసీపీ నేతలు ఇంటి దగ్గర పడుకుని డ్రామాలు ఆడుతున్నారు

- టీటీడీ గోశాలలో వయసు రీత్యా, అనారోగ్యంతో 44 ఆవులు చనిపోయాయన్న సత్యకుమార్
- దాల్మియా సిమెంట్స్ నుంచి జగన్ కు హవాలా మార్గంలో రూ. 720 కోట్లు వచ్చాయన్న మంత్రి
- లిక్కర్ స్కామ్ లో అందరి పేర్లు బయటకు వస్తాయని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:వైసీపీ నేతలపై బీజేపీ నేత, ఏపీ మంత్రి సత్యకుమార్ మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. టీటీడీ గోశాల వంటి సున్నితమైన అంశాన్ని కూడా వైసీపీ నేతలు రాజకీయాల్లోకి లాగారంటూ ఆయన మండిపడ్డారు. గత మూడు నెలల కాలంలో 44 ఆవులు చనిపోయాయనేది నిజమేనని... వయసు రీత్యా,

వివరాలు 2లో..


## అప్పుడు సైబరాబాద్‌పై ఉగ్రదాడికి కుట్ర

### ఎన్ఐఏ నివేదికలో కీలక విషయాలు

- హెడ్లీని గతంలో విచారించిన ఎన్ఐఏ
- ఉగ్రదాడుల ప్రణాళికలో భాగంగా పలుమార్లు భారత్‌కు వచ్చినట్లు వెల్లడి
- ఉగ్రదాడికి సంబంధించి రాజ్‌కోట్ చమురుశుద్ధి కర్మాగారం, సైబరాబాద్ ఉన్నట్లు వెల్లడి

పెన్ పవర్ డెస్క్:హైదరాబాద్‌లో ఉగ్రదాడికి లష్కరే తోయిబా (ఎల్ఈటీ) కుట్ర పన్నిందని, ముంబై పేలుళ్ల ప్రధాన సూత్రధారుల్లో ఒకడైన డేవిడ్ హెడ్లీ వెల్లడించినట్లు ఎన్ఐఏ నివేదిక పేర్కొంది. ముంబై పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడు తహవ్వుర్ హుస్సేన్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ విచారిస్తోంది. ఎన్ఐఏ గతంలోనే హెడ్లీని విచారించింది. ఈ విచారణలో హెడ్లీ సంచలన విషయాలు

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# నాగబాబు ఆశలు నెరవేరేట్లు లేవుగా?

జనసేన నేత నాగబాబుకు మంత్రి పదవి అందనంత దూరంలోనే ఉంది. ఆయనకు అస్సలు మంత్రి పదవి వస్తుందా? రాదా? అన్నది అనుమానం ఇప్పుడు అందరిలోనూ బయలుదేరింది. ఎమ్మెల్యే అయిన తర్వాత ఆయనకు మంత్రి పదవి వస్తుందని, పార్టీ కోసం కష్టపడిన నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వడంలో ఎవరికీ అభ్యంతరం ఉండదని పవన్ కల్యాణ్ బహిరంగంగానే చెబుతున్నారు. పార్టీ కోసం కష్టపడిన వారెవరైనా సరే పదవులు వస్తాయని పవన్ అన్నారు. పవన్ కల్యాణ్ చెప్పిన దాని ప్రకారం ఉగాది నాటికే నాగబాబు మంత్రి పదవి లభిస్తుందని చెప్పారు. అయితే ఉగాది వెళ్లిపోయినా ఇప్పటి వరకూ నాగబాబు మంత్రి పదవిపై ఊసే లేదు.

**వరస కార్యక్రమాలతో...**

పవన్ కల్యాణ్ చిన్న కుమారుడికి సింగపూర్ లో ప్రమాదం జరగడం, తర్వాత ఆయన వెన్ను నొప్పితో బాధపడుతుండటంతో పాటు కొన్ని సమస్యలతో నాగబాబు మంత్రి పదవి మరికొన్నాళ్లు వాయిదా పడినట్లు తెలిసింది. దీంతో పాటు చంద్రబాబు నాయుడు కూడా ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. అక్కడి నుంచి పదిహేడో తేదీ నుంచి ఐదు రోజుల పాటు యూరప్ పర్యటనలో ఉంటారు. చంద్రబాబు తన 75వ పుట్టిన రోజు వేడుకలను జరుపుకునేందుకు వెళు తున్నారు. దీంతో పాటు వచ్చే నెల 2వ తేదీన ప్రధాని మోదీ పర్యటన అమరావతిలో ఉండనుంది. అంటే మే మొదటి వారం వరకూ నాగబాబు మంత్రి పదవి గురించి ఆలోచన చేసే అవకాశం ఉండకపోవచ్చు.

**పిఠాపురం నియోజకవర్గంలో...**

నాగబాబును పిఠాపురం నియోజకవర్గానికి పంపిన పవన్ కల్యాణ్ అక్కడ పరిస్థితులను చక్కబెట్టాలని భావిస్తున్నారని తెలిసింది. మంత్రి పదవిలో ఉంటే పిఠాపురంలో మరింతగా రాజకీయ ఇబ్బందులు ఎదురవుతాయన్న ఆలోచన కూడా పవన్ చేస్తున్నట్లు తెలిసింది. ఎమ్మెల్సీగా ఉండి పిఠాపురంలో అన్నీ చక్కబెట్టేందుకు నాగబాబు సేవలను ఉపయోగించుకుంటే మంచిదని పవన్ కల్యాణ్ ఆలోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు కూడాచెబుతున్నాయి. అందుకే పవన్ కల్యాణ్ కూడా మంత్రి పదవి విషయంలో చంద్రబాబు వద్ద పట్టుబట్టడం లేదని, నిజంగా మంత్రి పదవి ఇవ్వాలనుకుంటే వెంటనే చంద్రబాబుతో మాట్లాడి గవర్నర్ అపాయింట్ మెంట్ తీసుకుని ప్రమాణ స్వీకారం చేయించేవారంటున్నారు.

**జిల్లాల పర్యటనలకు...**

కుటుంబంలో ఇద్దరు మంత్రివర్గంలో ఉంటే పార్టీని బలోపేతం చేయడం కుదరదని కూడా పవన్ కల్యాణ్ భావిస్తున్నారని అంటున్నారు. అందుకే నాగబాబుకు పిఠాపురం బాధ్యతలను అప్పగించి తాను జిల్లాల పర్యటనలు చేయించాలన్న ఉద్దేశ్యంతో పవన్ కల్యాణ్ ఉన్నట్లు చెబుతున్నారు. ఏమాత్రం పవన్ కల్యాణ్ కు ఆలోచన ఉన్నా వెంటనే మంత్రి పదవి విషయం చంద్రబాబు వద్ద ప్రస్తావించే వారంటున్నారు. దీంతో పాటు ఇప్పుడు మంత్రి వర్గ విస్తరణ జరిపితే చంద్రబాబుకు కూడా తలనొప్పిగా ఉంటుంది. స్థానిక సంస్థల ఎన్నికలు కూడా వస్తున్న నేపథ్యంలో నాగబాబుకు మంత్రి పదవి ఇప్పట్లో లేనట్లేనన్న

## సిట్ విచారణ అనంతరం విజయసాయి రెడ్డి ప్రెస్ మీట్...

# కీలక విషయాలు వెల్లడి!

- మొదటి పేజీ తరువాయి

వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి సిట్ విచారణ ముగిసింది. దాదాపు 3 గంటల పాటు ఆయనను సిట్ అధికారులు విచారించారు. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తనను సిట్ అధికారులు నాలుగు విషయాల గురించి అడిగారని తెలిపారు. తాను ఇచ్చిన సమాధానాలతో వారు తృప్తి చెందారనే అనుకుంటున్నానని చెప్పారు. గతంలో జరిగిన రెండు సమావేశాల గురించి అడిగారని... ఆ రెండు సమావేశాలు ఎక్కడ జరిగాయి, ఏం చర్చించారు, ఎవరెవరు పాల్గొన్నారని అడిగారని విజయసాయి తెలిపారు. తొలి సమావేశం హైదరాబాద్ లో, రెండో సమావేశం విజయవాడలో జరిగిందని... సమావేశాల్లో లిక్కర్ పాలసీపై చర్చించామని చెప్పానని వెల్లడించారు. ఈ సమావేశాల్లో వాసుదేవరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, సత్య ప్రసాద్, సజ్జల శ్రీధర్ పాల్గొన్నారని చెప్పానని తెలిపారు. కిట్ బ్యాగ్స్ గురించి అడిగితే తెలియదని చెప్పానని అన్నారు. ఏ కంపెనీలనైనా సిఫారసు చేశారా? అని అడిగారని... రెండు కంపెనీలకు సిఫారసు చేశానని చెప్పానని తెలిపారు. అదాన్ డిస్టిలరీకి రూ. 60 కోట్లు, డీకార్ట్ కంపెనీకి రూ. 40 కోట్ల రుణం 12 శాతం వడ్డీతో ఇప్పించానని... నిధుల వినియోగం గురించి తనకు తెలియదని చెప్పానని అన్నారు. ఆ ఫండ్స్ ఎలా వాడుకున్నారు, ఎలా రీఫండ్ చేశారనే విషయం రాజ్ కసిరెడ్డి మాత్రమే చెప్పగలరని తెలిపానని వెల్లడించారు.

మద్యం అమ్మకాల విషయంలో తాను ఎప్పుడూ జోక్యం చేసుకోలేదని చెప్పానని తెలిపారు. రాజ్ కసిరెడ్డి వసూలు చేసిన డబ్బులు ఎవరికి వెళ్లాయో తనకు తెలియదని చెప్పానని అన్నారు. అన్ని ప్రశ్నలకు రాజ్ కసిరెడ్డే సరైన సమాధానాలు చెబుతారని చెప్పానని తెలిపారు. రాజ్ కసిరెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నిస్తే అన్ని వివరాలు బయటకు వస్తాయని, విచారణకు మళ్లీ ఎప్పుడు పిలిచినా వస్తానని చెప్పానని తెలిపారు. లిక్కర్ స్కామ్ లో బిగ్ బాస్ ఎవరనేది రాజ్ కసిరెడ్డినే అడగాలని విజయసాయి చెప్పారు. 2017-18లో పార్టీలోకి రాజ్ కసిరెడ్డి వచ్చారని... ఆయన చాలా తెలివైన క్రిమినల్ అని అన్నారు. ఆయన అలాంటి వాడు కాదనే తాను అయన్ను ఎంకరేజ్ చేశానని తెలిపారు. ఆయనకు ఎన్ఆర్ఐ విభాగం, ఆ తర్వాత ప్రశాంత్ కిశోర్ బాధ్యతలను అప్పగించానని... కానీ ఆయన పార్టీని, ప్రజలను మోసం చేశారని అన్నారు. ఈ విషయం అందరికీ తెలిసిందేనని చెప్పారు. జగన్ పక్కనున్న కోటరీ తనపై లేనిపోనివి చెప్పి ఆయన మనసు మార్చిందని విజయసాయి మండిపడ్డారు. కోటరీ వేధింపులు భరించలేకపోయానని...

వారి వల్ల ఎన్నో ఇబ్బందులు పడ్డానని చెప్పారు. వైసీపీలో తన నెంబర్ టూ స్థానం 2 వేల స్థానానికి పడిపోయిందని అన్నారు. వ్యవసాయం చేసుకుంటున్న వ్యక్తికి రాజకీయాలు ఎందుకని కొందరు వ్యాఖ్యానిస్తున్నారని... తాను ఎంపీ పదవి కావాలని ఎప్పుడూ అడగలేదని చెప్పారు. తాను అడగకుండానే తనకు రాజ్యసభ పదవి వచ్చిందని తెలిపారు. మళ్లీ రాజకీయాల్లోకి రావాలనుకుంటే తనకు ఇతరుల అనుమతి అవసరం లేదని... ప్రజలు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు రాజకీయాల్లోకి వస్తానని అన్నారు. వారి సొంత న్యూస్ ఛానల్లో తనపై వ్యంగ్యంగా కథనాలు రాస్తున్నారని విమర్శించారు.

## వైసీపీ నేతలు ఇంటి దగ్గర పడుకుని

# డ్రామాలు ఆడుతున్నారు

- మొదటి పేజీ తరువాయి

అనారోగ్య కారణాలతో అవి మృతి చెందాయని చెప్పారు. వేల ఆవులు ఉన్న చోట ఇలాంటి మరణాలు సహజమేనని అన్నారు. గోశాలలో ఏం జరుగుతోందో చూపిస్తాం రమ్మంటే రాకుండా వైసీపీ నేతలు ఇంటి దగ్గర పడుకుని డ్రామాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. మడకశిరలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు సత్యకుమార్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి, సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యప్రసాద్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. క్విడ్ ప్రోకోలో భాగంగా దాల్మియా సిమెంట్స్ నుంచి జగన్ కు హవాలా మార్గంలో రూ. 720 కోట్లు వచ్చాయని... అందుకే దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఈడీ అటాచ్ చేసిందని సత్యకుమార్ అన్నారు. మదనపల్లిలో రికార్డుల దహనం కేసులో కూడా అన్ని విషయాలు బయటకు వస్తాయని చెప్పారు. తిరుమల కల్తీ నెయ్యి, వైసీపీ హయాంలో లిక్కర్ స్కామ్ లో ఎవరెవరు ఉన్నారో అందరి పేర్లు బయటకు వస్తాయని అన్నారు. కోడికత్తి, బాబాయ్ గుండెపోటు విషయాల్లో వైసీపీ ఎలాంటి డైవర్షన్ పాలిటిక్స్ చేసిందో అందరికీ తెలుసని చెప్పారు.

## అప్పుడు సైబరాబాద్‌పై ఉగ్రదాడికి కుట్ర

## ఎన్ఏఐ నివేదికలో కీలక విషయాలు

- మొదటి పేజీ తరువాయి

వెల్లడించినట్లు ఎన్ఐఏ నివేదిక ద్వారా తెలుస్తోంది. తాను ఎల్ఈటీతో కలిసి పనిచేసినట్లు డేవిడ్ హెడ్లీ వెల్లడించాడు. ఉగ్రదాడుల ప్రణాళికలో భాగంగా పలుమార్లు భారత్ వచ్చినట్లు చెప్పాడు. లష్కరే తోయిబాలో తాను ఆయుధాలు వాడటానికి సంబంధించి మూడు నెలల పాటు శిక్షణ తీసుకున్నట్లు తెలిపాడు. భారత్‌లో జరగబోయే ఉగ్రదాడులకు సంబంధించి ఎల్ఈటీ సభ్యులు చూపించిన మ్యాప్‌లో రాజ్‌కోట్‌లోని చమురుశుద్ధి కర్మాగారం, హైదరాబాద్‌లోని సైబరాబాద్ ఉన్నట్లు పేర్కొన్నాడు. భారత్‌కు తనను పంపాలని లష్కరే తోయిబా భావించినప్పుడు హైదరాబాద్, నాగపూర్, కోల్‌కతా, పుణే, బెంగళూరు నగరాలపై చర్చ జరిగిందని చెప్పాడు. చివరకి పర్యాటకుడిగా ముంబై పంపించి, అక్కడ రెక్కీ నిర్వహించి దాడికి పాల్పడినట్లు వెల్లడించాడు.

## థాంక్యూ వెరీ మచ్ రామ్మోహన్ నాయుడు

**పెన్ పవర్ డెస్క్:** ఇటీవల విశాఖ నుంచి విజయవాడకు మార్నింగ్ ఫ్లయిట్స్ రద్దు చేయడం వల్ల... విశాఖ నుంచి అమరావతి రావాలంటే హైదరాబాద్ మీదుగా తిరిగి రావాల్సి వస్తోందని టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అందుకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ... విశాఖ నుంచి కొన్ని సాంకేతిక కారణాలతో ఆగిపోయిన అన్ని దేశీయ, విదేశీ విమాన సర్వీసులను నెల రోజుల్లోపు పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఏపీలోని ప్రతి విమానాశ్రయానికి కనెక్టివిటీ పెంచేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తాజాగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటన పట్ల గంటా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. థాంక్యూ వెరీ మచ్ రామ్మోహన్ నాయుడు... అంటూ కృతజ్ఞతలు తెలిపారు. సాంకేతిక కారణాలతో విశాఖ నుంచి ఆగిపోయిన అన్ని దేశీయ, విదేశీ విమానాలను నెలరోజుల్లోపు పునరుద్ధరిస్తామని, దీనిపై విమాన నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామన్న మీ ప్రకటన విశాఖ విమాన ప్రయాణికుల్లో ఆనందం నింపిందని గంటా తెలిపారు. మీ చొరవతో ఐటీ, టూరిజం, ఫార్మా తదితర కీలక రంగాల్లో వ్యాపార కార్యకలాపాలకు ఊతమిచ్చేలా భవిష్యత్ లో ఎయిర్ కనెక్టివిటీ పెరగాలని, కొత్త సర్వీసులు ప్రవేశపెట్టాలని ఆశిస్తున్నాం అని గంటా సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

## కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి డుమ్మా కొట్టిన రాజాసింగ్!

- మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ లో బీజేపీకి ఉన్న ఏకైక ఎమ్మెల్యే ఈ సమావేశానికి గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. కొన్ని రోజులుగా కిషన్ రెడ్డికి, రాజాసింగ్ మధ్య విభేదాలు కొనసాగుతున్నట్టు పార్టీలో అంతర్గతంగా చర్చ జరుగుతోంది. అన్ని కులాలు, వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ బీజేపీ అని... కానీ, పార్టీ రాష్ట్ర నాయకత్వం కేవలం ఒక వర్గానికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చేలా రాజకీయాలు చేస్తోందని రాజాసింగ్ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర అధ్యక్ష హోదాలో ఉన్న కిషన్ రెడ్డి కొందరికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఇటీవల ఆయన వ్యాఖ్యానించారు. కొన్నేళ్లుగా పార్టీలో సీనియర్లు పేరుకుపోయారని... వారిని వెంటనే పార్టీ నుంచి పంపిస్తే తప్ప పరిస్థితిలో మార్పు రాదని ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

## ‘స్వచ్ఛ ఆంధ్ర’ ఏప్రిల్ నెల థీమ్ ను

# వెల్లడించిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ను ఎంచుకుని నిర్వహిస్తున్నాం. ఈసారి ‘ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం’ థీమ్ ను ఎంచుకోవడం జరిగింది. ఎందుకంటే చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుంది. ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎన్జీఓలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరుతున్నాను. ఎక్కడికక్కడ ఇ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయండి. వీటి నిర్వహణకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఎస్‌హెచ్‌జి సభ్యులను గుర్తించి.. వారి సేవలను వినియోగించుకోండి.

‘రెడ్యూస్, రీయూజ్,

రీ సైకిల్” అనేది ఈ - వేస్ట్ కలెక్షన్ సెంటర్ల నినాదం కావాలి. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి తద్వారా స్వర్ణాంధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు వెళ్లే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నాను” అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## కర్ణాటకలో ఘోర రోడ్డుప్రమాదం...

## నలుగురు ఏపీ వాసుల దుర్మరణం!

- మొదటి పేజీ తరువాయి

మృతులందరూ హిందూపురానికి చెందినవారే. మృతులను నాగరాజు, నాగభూషణ్, సోమ, మురళిగా గుర్తించారు. వీరు హిందూపురం నుంచి కర్ణాటకలోని యాద్గిర్ జిల్లా షహర్‌పూర్ వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో డ్రైవర్ ఆనంద్ గాయాలతో బయటపడ్డాడు. స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గబ్బూర్ పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇలాంటివి మరో 100 కేసులు

# పెట్టినా భయపడను

- మొదటి పేజీ తరువాయి

ఏ తప్పు జరిగినా తాను నిలదీస్తూనే ఉంటానని చెప్పారు.

తప్పుడు హామీలు ఇచ్చి మీరు అధికారంలోకి వచ్చారని... 10 నెలల కాలంలోనే కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని అన్నారు. మీ పాలనలో జరిగే తప్పులను ప్రశ్నించకపోతే అది పాపం అవుతుందని వ్యాఖ్యానించారు. దేవుడిని అడ్డం పెట్టుకుని మీరు చేస్తున్న రాజకీయాలను హిందువులు, రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

## కాకాణిని పట్టించిన వారికి బహుమతి ఇస్తా:

# సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బంపర్ ఆఫర్

### కాకాణి ఎక్కడున్నాడో తెలియడం లేదన్న సోమిరెడ్డి

### పిరికిపందలా దాక్కున్నాడని ఎద్దేవా

### మంత్రులుగా పనిచేసిన వాళ్లు ఇలా పారిపోతారని అనుకోలేదని వ్యాఖ్య



క్వార్ట్జ్ అక్రమ మైనింగ్, అక్రమ రవాణా కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ పరారీలో ఉన్న సంగతి తెలిసిందే. నెల రోజులుగా ఆయన ఆచూకీ తెలియడం లేదు. ఆయన కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ఇలా పలు ప్రాంతాల్లో పోలీసులు గాలిస్తున్నారు. ఆయన బంధువులు, స్నేహితుల ఇళ్లపై కూడా నిఘా పెట్టారు. ఈ నేపథ్యంలో టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బంపర్ ఆఫర్ ప్రకటించారు. కాకాణి గోవర్ధనన్ ఎక్కడున్నారో తెలియడం లేదని... కాకాణి ఆచూకీ చెప్పిన వారికి బహుమతి ఇస్తానని సోమిరెడ్డి చెప్పారు. వైసీపీ వాళ్లు అయినా సరే ఆయన ఆచూకీ చెపితే వారికి కాకాణి ఇంటి పక్కన ఉన్న కరోనా హౌస్ ను బహుమతిగా ఇద్దామని అనుకుంటున్నానని చెప్పారు. పోలీసుల చొక్కాలు విప్పుతానని కాకాణి అన్నాడని, సవాళ్లు విసిరాడని, తొడలు కొట్టాడని... ఇప్పుడు ఎక్కడున్నాడని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు. పిరికిపందలా దాక్కున్నాడని అన్నారు. కాకాణి దర్శనమిస్తే చూడాలని ఉందని... మంత్రులుగా పని చేసిన వాళ్లు పిరికివాళ్ల మాదిరి ఇలా పారిపోతారని అనుకోలేదని దెప్పిపొడిచారు. వల్లభనేని వంశీ కూడా పెద్ద తప్పు చేశాడని... జగన్ కు ఏ మాత్రం మానవత్వం ఉన్నా వల్లభనేని వంశీ తప్పుగా మాట్లాడినప్పుడే చర్యలు తీసుకోవాల్సిందని అన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో 22 మంది మావోయిస్టుల లొంగుబాటు

- మొదటి పేజీ తరువాయి

రూ. 50,000 ఆర్థిక సహాయం అందించినట్లు వెల్లడించారు. వీరికి ప్రభుత్వ పునరావాస పథకాన్ని వర్తింపజేస్తామని అన్నారు.

## రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలి

- మొదటి పేజీ తరువాయి

నూతన వెంచర్ లో రతన్ టాటా విగ్రహాన్ని రఘురామ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రతన్ టాటా కేవలం పారిశ్రామికవేత్త మాత్రమే కాదని, గొప్ప మానవతావాది అని కొనియాడారు.

విద్య, వైద్య రంగాల్లో రతన్ టాటా ఎనలేని సేవలను అందించారని రఘురామ అన్నారు. దేశానికి, దేశ ప్రజలకు ఆయన అందించిన సేవలను ఎల్లవేళలా గుర్తుంచుకోవాలని చెప్పారు. రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలని తాను నాలుగేళ్ల క్రితమే ప్రధాని మోదీకి లేఖ రాశానని తెలిపారు. ఆయనకు భారతరత్న ఇచ్చినా, ఇవ్వకపోయినా... ప్రతి భారతీయుడి గుండెలో ఆయన రత్నమేనని అన్నారు. ఏ రియలెస్టేట్ వెంచర్ లోనైనా దేవుళ్ల విగ్రహాలు పెడతారని... ఇక్కడ మాత్రం రతన్ టాటా విగ్రహాన్ని పెట్టారని అభినందించారు.

# పెన్ పవర్

వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా


## టీటీడీ చైర్మన్‌కు ఒంటిమిట్ట రామాలయ అర్చకుల ఆశీర్వాదం




**తిరుమల పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 18 :** ఏప్రిల్ 05 నుండి 15వరకు, కడప జిల్లా, ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా జరిగిన సందర్భంగా ఆ ఆలయ అర్చకులు, శుక్రవారం సాయంత్రం టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడును తిరుమలలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి, వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం స్వామివారి తలంబ్రాలు, వస్త్రాలు, తీర్థ ప్రసాదాలను చైర్మన్ కు అందించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ఆలయ డిప్యూటీవో శ్రీ నటేష్ బాబు కూడా ఉన్నారు.

## అహోబిల లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయ అభివృద్ధికి కృషి

### కేంద్ర ఆహార పౌర సరఫరాలు, శుద్ధ ఇందన శాఖామాత్యులు ప్రహ్లాద్ జోషి





**అహోబిలం, పెన్ పవర్ నంద్యాల, ఏప్రిల్ 18 :** అహోబిల లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కేంద్ర ఆహార పౌర సరఫరాలు, శుద్ధ ఇందన శాఖామంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. శుక్రవారం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారి, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, గ్రీన్ కోసంస్థ ప్రతినిధులు మంత్రి వెంట పాల్గొన్నారు. తొలుత ఆలయం వద్దకు చేరుకున్న కేంద్ర మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆయనచే విశేష పూజలను చేయించారు. అనంతరం స్వామి వారి చిత్రపటాలను అందజేసి శేష వస్త్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర ఆహార పౌర సరఫరాలు, శుద్ధ ఇందన శాఖామంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ అహోబిల శ్రీలక్ష్మి నరసింహ స్వామి తమ ఇంటి ఇలవేల్పు అని అహోబిలంలో స్వామివారిని దర్శించుకోవడం తనకెంతో ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. అహోబిల లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. కర్నూలు జిల్లాలో గల ఓర్వకల్ వద్ద గల సోలార్ ప్లాంట్ లో అత్యధిక విద్యుత్ ఉత్పాదనకు ముమ్మరంగా పనులు చేయడం జరుగు తోందని కేంద్రమంత్రి ప్రహ్లాదు జోషి తెలిపారు. ఓర్వకల్ మండలం పిన్నాపురం గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్టు నిర్మాణం పనులను రానున్న 6 నెలల్లో పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని అన్నారు. సోలార్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులో జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగిందని త్వరలోనే పనులను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని మంత్రి జోషి హామీ ఇచ్చారు. దేశాభివృద్ధి కోసం నిత్యం శ్రమించే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహకారంతో సోలార్ ప్లాంట్ లో 1700 మెగావాట్ల విద్యుత్తు ఉత్పాదనకు ముమ్మారంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. కేంద్ర మంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పర్యవేక్షణలో ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ధర్మవరం అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్నాం

- ప్రజారోగ్యానికే తొలి ప్రాధాన్యత - కుల , మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు
- రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి - రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



**ధర్మారం, పెన్ పవర్ ఏప్రిల్ 18 :** ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్నామని, ప్రజాసమస్యలపై తక్షణమే స్పందిస్తూ పరిష్కరింపజేస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రిగారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ పేదలు, మధ్య తరగతి ప్రజలు అనారోగ్యం బారిన పడినప్పుడు వారిపై భారంగా మారుతున్న వైద్య ఖర్చులు మేము గమనిస్తున్నాం. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటివరకు రూ. 1.95 కోట్లకు పైగా, తాజాగా మరో రూ. 42 లక్షలు కలిపి మొత్తం రూ.2.37 కోట్లు ప్రజలకు అందించటం జరిగింది. ఇది గత 10 నెలల్లో అభివృద్ధి పథంలో సాధించిన మైలురాయి. పేదలకు ఉచితంగా, నాణ్యమైన వైద్యం అందించేందుకు NTR వైద్య సేవ ద్వారా ముందస్తుగా ఆసుపత్రుల్లో చికిత్స పొందేలా ప్రోత్సహించడమే మా లక్ష్యం. అలాగే, Letter of Credit (LOC) ద్వారా కూడా నిధుల మంజూరును వేగవంతం చేస్తున్నాం. మా సేవలో, మతం, కులం, రాజకీయ పార్టీలకు సంబంధం లేదు. ప్రజల అవసరాలే మాకు ప్రాముఖ్యం. పేదలు ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, తక్షణమే మా కార్యాలయాన్ని సంప్రదించగలరు. రెవెన్యూ సమస్యల విషయంలో రాష్ట్ర స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. భూముల పేరు మార్పులు, వెబ్‌ల్యాండ్ సమస్యలు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఉన్నాం. పరిష్కారానికి సమయం పట్టవచ్చు, తమ దృష్టికి వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరిస్తాం. విద్య, ఉపాధి రంగాల్లో అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. 28 మంది మెరిట్ విద్యార్థులకు ఉచితంగా సివిల్స్ శిక్షణ, జాబ్ మేళాల్లో 5000 మందికి పైగా అప్లికేషన్లు, ఒక్కరోజులో 1800 మంది ఉద్యోగాల భద్రత.

**మౌలిక సదుపాయాల కల్పనలో కూడా :** 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పూర్తయి త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నాం. 10 పడకల డయాలసిస్ సెంటర్ ప్రారంభానికి సన్నాహాలు జరుగుతున్నాయి. 4 ఎకరాల్లో ఎలక్ట్రిక్ మహాప్రస్థానం నిర్మాణం ప్రారంభం. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, షెడ్లు, బీసీ రుణాల అమలు. PM కిసాన్ ద్వారా రైతులకు సోలార్ విద్యుత్, సాగునీటి పథకాలు. ఎక్స్టెండెడ్ మున్సిపల్ ఏరియాల్లో రోడ్లు, లైట్లు, తదితర అవసరాలపై ప్రత్యేక దృష్టి. ఫైనాన్షియల్ స్థిరత్వం ఏర్పడుతున్నందున, గత 20–30 ఏళ్లుగా చెల్లించని పరిహారాలను కూడా త్వరలో చెల్లించే ప్రక్రియ వేగవంతం చేస్తున్నాం. ఈ కార్యాచరణలో మీడియా మిత్రుల సహకారం తరువాయి 5లో..

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కారక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ ఏప్రిల్ 18 :** ఈనెల 19వ తేదీ మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజ కుమారి మండల స్పెషల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీఓలను ఆదేశించారు. శుక్రవారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ పటిష్ట అమలుపై జిల్లాధికారులు, సంబంధిత మండల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయడంతో పాటు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు అందరినీ ఆహ్వానించి పాల్గొనేలా చూడాలని ఎంపీడీవోలు తాహిల్దరులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శులు సైతం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారని... ఈ మేరకు జిల్లాలో అందరినీ భాగస్వాములు చేసి స్వచ్ఛ అమలుపై ఆర్టీవోలు, డిఎల్డిఓలు, డిఎల్పిఓలు, మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీఓలు, ఈఓఆర్డీలు, మున్సిపల్ కమిషనర్లు, సిడిపివోలు, మండల మెడికల్ ఆఫీసర్స్, ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పారిశుద్ధ కార్యక్రమాల్లో ముమ్మరంగా పాల్గొనేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మాసంలో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని ఈ మేరకు అన్ని కార్యాలయాల్లో పాడైపోయిన కీబోర్డు, మౌస్, మానిటర్స్, సిపియు, యుపిఎస్, స్టెబిలైజర్ ఇతర కంప్యూటర్ పరికరాల జాబితాను తయారుచేసి ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీసైకిల్, రీయూస్) సెంటర్లకు తరలించి సంబంధిత తరువాయి 5లో..

## హక్కుల సాధనం కోసం బీసీలు ఐక్యత

### బీసీలకు న్యాయం చేసిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్ : ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



**ధర్మవరం, పెన్ పవర్ ఏప్రిల్ 18 :** హక్కుల సాధనం కోసం బీసీలు అందరూ ఐక్యతను చాటుకోవాలని, అప్పుడే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పోలా ఫంక్షన్ హాల్ లో మహిళ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలుగా నియమితులైన సంకారపు జయశ్రీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి, రాష్ట్రంలో బిసి సంఘము యొక్క ప్రాధాన్యతను వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మంత్రితో పాటు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్రావు, విశ్రాంత ఐపీఎస్ ఆఫీసర్ చిరంజీవి, జిల్లా అధ్యక్షులు నామాల శంకర్, రాష్ట్ర నాయకులు క్రాంతి కుమార్, ఏపీ స్వీట్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమాతం కాటమయ్య, టిడిపి పట్టణ అధ్యక్షుడు పరీక్ష సుధాకర్ తదితరులు హాజరు కావడం జరిగింది. తొలుత జ్యోతి ప్రజలను చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హక్కులపై పోరాట ప్రతిభను చైతన్య పరచాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందని తెలిపారు. ఐక్యంగా ఉన్నప్పుడే ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి సంఖ్యాబలం పెంచుకునే అవకాశం ఉంటుంది అని వారు స్పష్టం చేశారు. చట్టసభల్లో బీసీల గురించి ప్రస్తావించిన మహనీయుడు కీర్తిశేషులు నందమూరి తారకరామారావు అని వారు గుర్తు తరువాయి 5లో..

## కూచిపూడి కళాకారులకు మంత్రి సత్య కుమార్ యాదవ్ సన్మానం

### గిన్నీస్ సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రధానం





**ధర్మవరం పెన్ పవర్ ఏప్రిల్ 18 :** ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ శుక్రవారం ధర్మవరం శ్రీ లలిత నాట్య కళా నికేతన్ నాట్య గురువులు బాబు బాలాజీ, కమల బాలాజీ రామ లాలిత్య శిష్య బృందం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో 2023లో జరిగిన కూచిపూడి మహా బృంద నాట్యంలో పాల్గొని గిన్నీస్ వరల్డ్ రికార్డ్ సాధించిన 12 మందికి మంత్రి వారి చేతుల మీదుగా అందరికి గిన్నీస్ సర్టిఫికెట్స్, మెడల్స్,అందచేసి శాలువాలు కప్పి అందరినీ సన్మానించారు. గురువు బాబు బాలాజీ నీ వారి కృషిని కొనియాడారు. 12 మంది వారి సమక్షం లో కూచిపూడి ఝూనుత శబ్దం అనే నాట్యాన్ని ప్రదర్శించారు.నాట్యం చేసిన కళాకారులను ఎంతగానో ప్రశంసించారు. మీ వల్ల ధర్మవరం నియోజక వర్గంకి మంచి పేరు,గుర్తింపు వచ్చిందని ప్రశంసించి, భవిష్యత్తులో ఇంకా మంచి అవకాశాలు కల్పిస్తానని ఆశీర్వదిం చారు. ఇంతటి మహా అవకాశం ఇచ్చి తమ శిష్యులను సన్మానించి నందుకు గురువు బాబు బాలాజీ, రామ లాలిత్య తమ ఆనందాన్ని మంత్రికి ధన్యవాదాలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అంబటి అరుణశ్రీ, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేస్, అంబటి సతీష్, గిర్రాజ్ నగేష్, మైనార్టీ నాయకులు కృష్ణాపురం జమీర్, వీర నారప్ప, చిగిచెర్ల ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్ట్ ల ద్వారా భారతదేశ మరింత అభివృద్ధి

### గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్‌ను పరిశీలించిన మంత్రి ప్రహ్లాద్ జోషి




**కర్నూలు, పెన్ పవర్ ఏప్రిల్ 18 :** కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజలు పేదరికం నుండి బయట పడుతున్నారని కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్& పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ&రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. శుక్రవారం గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ సైట్‌ను పరిశీలించిన అనంతరం మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం అన్నారు. ప్రస్తుతం మనం అభివృద్ధి చెందడంలో ప్రపంచంలో 5వ స్థానంలో ఉన్నామని త్వరలోనే 3వ స్థానానికి చేరుకుంటామన్నారు. గత 10 సంవత్సరాల నుండి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పరిపాలనలో దేశం అగ్రగామిగా దూసుకొని పోతుందన్నారు. దేశంలో 10 సంవత్సరాల క్రిందట 18 వేల 700 గ్రామాలకు కరెంటు తీగలు అనేవి ఉన్నాయని తెలియకుండా ఉన్నవారికి మన ప్రభుత్వంలో కరెంటు సౌకర్యాన్ని కల్పించడం జరిగింద న్నారు. ప్రస్తుతం ప్రతి ఇంటిలో కరెంటుతో పని చేసే వస్తువులు ఉన్నాయన్నారు. పిఎం సూర్యగర్ పథకం ద్వారా పేదలు తక్కువ ఛార్జ్ లకే విద్యుత్ వినియోగించుకుంటున్నారన్నారు.. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారని ఇది కేంద్ర ప్రభుత్వ పని చేసే విధానమని తెలిపారు... ఈ ప్రాజెక్టు వల్ల తను చాలా గర్వంగా మరియు సంతోషంగా ఉన్నానన్నారు. ఎందుకంటే ఇది ఒక ప్రత్యేకమైన ప్రాజెక్టు అని ఒకసారి వాడిన నీటితో విద్యుత్ ఉత్పత్తి చేయడం అదే నీటిని మళ్లీమళ్లీ వినియోగించుకుని విద్యుత్తు ని ఉత్పత్తి చేయడం అనేది చాలా మంచి విధానం అన్నారు. ఈ విధమైన ఆలోచనలు మరియు యూనిక్ ప్రాజెక్టు వల్ల దేశం మరింత అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఇటువంటి ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వము ఆహ్వానిస్తుందని మరియు వీటికి ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టు 60 సంవత్సరాలు పైగా పనిచేసే సామర్థ్యం కలదని ఈ ప్రాజెక్టు అతి త్వరలో పూర్తి సామర్థ్యంతో పనిచేస్తుందన్నారు. కేవలం సోలార్ విద్యుత్ పైనే ఆధారపడి ఉండకూడదని ప్రత్యామ్నాయంగా గాలి విద్యుత్తు, నీటి విద్యుత్తు ను వినియోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్‌లో 4,000 MW సౌర, 1,000 MW పవన మరియు 1,680 MW పంప్ చేయబడిన జలవిద్యుత్ ఉత్పత్తి ఉన్నాయని తెలిపారు. గ్రీన్ కో కంపెనీ హైడ్రోజన్ పవర్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టులపై పనిచేస్తున్నారని దేశంలోని 20 రాష్ట్రాలలో వీరు వీటిని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు..ఈ విధంగా దేశాభివృద్ధికి కృషి చేస్తున్న గ్రీన్ కో మేనేజింగ్ డైరెక్టర్ చలమల శెట్టి అనిల్ కుమార్ కు శుభాకాంక్షలు అభినందలు తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, చిక్బల్లాపూర్ ఎంపీ జి.సుధాకర్ రెడ్డి, గ్రీన్ కో మేనేజింగ్ డైరెక్టర్ చలమల శెట్టి అనిల్ కుమార్, కర్నూల్ ఆర్డీఓ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 16వ ఆర్థిక సంఘం సభ్యులకు సాదర వీడ్కోలు



**రేణిగుంట, పెన్ పవర్ ఏప్రిల్ 18 :** తిరుపతి జిల్లా రెండు రోజుల పర్యటన అనంతరం శుక్రవారం ఉదయం ఢిల్లీకి తిరుగు పయనమైన 16వ ఆర్థిక సంఘం చైర్మన్ డా.అరవింద్ పనగారియా మరియు సభ్యులు అన్నే జార్జ్ మ్యాథ్యూ, డా.మనోజ్ పాండా, రిత్విక్ పాండే, కేకే మిశ్రా, అమృత, ఆదిత్య పంత్ తదితర సభ్యులతో కూడిన బృందానికి రేణిగుంట విమానాశ్రయం నందు సాదర వీడ్కోలు లభించింది. ఆం.ప్ర రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ పీయూష్ కుమార్, తిరుపతి జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్.తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్.మౌర్య, ఆర్డీవో శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి సంబంధిత లైజన్ అధికారులు తదితరులు 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియ మరియు సభ్యులకు సాదర వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ అరవింద్ పనగారియా, సభ్యులకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ పీయూష్ కుమార్, జిల్లా కలెక్టర్ లతో కలిసి ఎంతో ప్రసిద్ధి గాంచిన శ్రీకాళహస్తి కలంకారి క్లస్టర్ నందు తయారు చేయబడిన పెద్ద కలంకారి క్యాన్వాస్ ను అందించారు. అలాగే జిల్లాలోని శ్రీకాళహస్తి కలంకారి క్లస్టర్ వాటి ప్రాశస్త్యాన్ని జిల్లా కలెక్టర్ కమిషన్ కు వివరించారు. అంతకు మునుపు నేటి శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని 16వ ఆర్థిక కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు సుప్రభాత సేవలో సేవించుకుని దర్శించుకున్నారు.



## గోశాలపై చిల్లర రాజకీయాలు వద్దు : డా.తులసి రెడ్డి



**వేంపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 18 :** తిరుపతి లోని టిటిడి గోశాల పై గత కొన్ని రోజులుగా అటు వైకాపా ,ఇటు టిడిపి కూటమి పార్టీలు చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి అన్నారు. వైకాపాకు గానీ, టిడిపి కూటమి పార్టీలకు గానీ గోమాతల మీద,కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి మీద,టిటిడి మీద, హిందూ మతం మీద ఏ మాత్రం భక్తి గానీ, గౌరవం గానీ లేవన్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలు, సవాళ్లు, ప్రతి సవాల్లతో రాజకీయంగా పై చేయి సాధించాలన్న దుగ్ధ తప్ప మరేమీ లేదు అన్నారు. గోమాతల మృతి పై విచారణ జరిపి వాస్తవాలు ప్రజలకు చెప్పి భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసుకోవాలని,దిగజారుడు రాజకీయాలు కట్టి పెట్టాలని తులసి రెడ్డి సూచించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

### అగ్నిమాపక జిల్లా అధికారి వి.శ్రీనివాస్ రెడ్డి



**అనంతపురం పెన్ పవర్ ఏప్రిల్ 18 :** కర్మాగారం పరిసర ప్రాంతాల్లో ఆయిల్‌తో నిండినటువంటి గుడ్డలు, చెత్త చెదారాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా అగ్నిమాపక అధికారి వి.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవ కార్యక్రమం లో బాగంగా అనంతపురం జిల్లాలోని సప్తగిరి క్యాంపర్ ప్రైవేట్ లిమిటెడ్, లోలురు, గార్లదిన్నె మండలము నందు సప్తగిరి క్యాంపర్ ఉపాధ్యక్షుడు యూ. ఎండీ. హనీఫ్ సహకారంతో జిల్లా అగ్నిమాపక అధికారి వి.శ్రీనివాస్ రెడ్డి, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి కే.పీ. లింగమయ్య ఆధ్వర్యంలో అగ్ని ప్రమాద నివారణ చర్యలు గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారులు కార్మికులకు తెలియజేస్తూ అగ్ని ప్రమాదం జరిగిన ఎడల దానిని ఎటువంటి పరికరములతో ఆర్పవలెను అని అలాగే ఆస్తి నష్టము మరియు ప్రాణ నష్టము జరగకుండా ఏ విధంగా కాపాడుకోవలెను స్పృహ కోల్పోయిన వ్యక్తులను ఎటువంటి పద్ధతులలో వారిని రక్షించవలెను అని తెలుపుతూ అగ్ని ప్రమాదం జరిగిన యెడల ఇచ్చట ఉన్న పరికరాలు హైడ్రేట్ ద్వారా హెజుల ద్వారా వాటర్ ను ఎలా స్ప్రే చేయవలెను జెట్ రూపంలో ఎలా కొట్టవలెను అని డెమో చేసి చూపించడమైనది. గ్యాస్ ఫైర్ జరిగిన ఎడల మరియు ఆయిల్ ఫైర్స్ జరిగిన ఎడల ఏ విధంగా అప్రమత్తతతో ఉండి సిఓ2 లాంటి పరికరాలతో ప్రమాదం పెద్దగా కాకుండా చిన్న స్థాయిలో ఉన్నప్పుడే ఏ విధంగా ఆర్పుకోవలెను అనే మెలకువలు డెమో ద్వారా చేసి చూపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్. రమేష్ కుమార్ రెడ్డి, జి.గోవిందరాజులు, ఎస్. రామయ్య, కే.కృష్ణకుమార్,బి.మదన్మోహన్ రెడ్డి, పి.సంజీవ రాయుడు, ఈ.ఈరేష్ గౌడ్, బి.రాఘవేంద్ర, బి.పెంచలయ్య, వై.ఓబిరెడ్డి, ఏ.వంశీకృష్ణ,బి.అంకిరెడ్డి, సి.మధుసూదన, ఎం.రమేష్, ఎస్. అక్బర్ బాషా, బి.మనోహర్ జి .శివన్న, ఎం .బాల వెంకటయ్య, కే.తిరుపాలు, బి.రవి, డి. శివతేజ, డి.శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పండ్ల తోటల పెంపకం దరఖాస్తు : జిల్లా డ్వామా పిడి రవికుమార్



**చిత్తూరు, పెన్ పవర్ ఏప్రిల్18 :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకంకు రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని చిత్తూరు జిల్లా ఉపాధి హామీ పథక సంచాలకులు రవికుమార్ ప్రకటనలో తెలిపారు. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో చిత్తూరు జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఉపాధి హామీ పథకం, ఉద్యాన శాఖలు సంయుక్తంగా జిల్లాలో ఐదువేల ఎకరాలలో పండ్ల తోటల పెంపకం కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. మామిడి, జామ, కొబ్బరి, దానిమ్మ, అల్లి నేరేడు, చింతకాయ, సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్, మొదలైన రకాల పండ్ల తోటల పెంపకం చేపట్టవచ్చు అలాగే పూల సాగు మల్లె రోజా ఆసక్తిగల రైతులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్క చిన్న సన్నకార రైతులు ప్రతి ఒక్కరు పండ్ల తోట పెంపకం కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.మండల పరిధిలోని ఉపాధి హామీ పథక కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు ఫారాలు కార్యాలయంలో అందుబాటులో ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క రైతు ఈ నెల చివరిలోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటనలో తెలిపారు.

## పాడె మోసిన ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 18 :** రేణిగుంట మండలం గొల్లపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెద్ది శెట్టి శంకర్ భార్య లీలావతి మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నాయకులతో కలిసి శుక్రవారం గొల్లపల్లి చేరుకొని ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అంతిమయాత్రలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొని పాడే మోశారు.

## గుడ్ ఫ్రైడే వేడుకలలో పాల్గొన్న తలపా దామోదరం రెడ్డి



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 18 :** రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకు తోట రాహుల్ ఆధ్వర్యంలో రేణిగుంట నందు గల బెరాకా ప్రార్థనా మందిరం నందు గుడ్ ఫ్రైడే వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఏసుక్రీస్తు మానవాళి కోసం ఆయన చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే అత్యంత పవిత్రమైన దినం గుడ్ ఫ్రైడే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, గుణశేఖర్, ఆసిఫ్, నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరత్నం, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర వేద విజ్ఞాన పీఠాన్ని... రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్



**తిరుమల, పెన్ పవర్ ఏప్రిల్ 18 :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు మరియు కమిషన్ సభ్యులు గొండు సీతారాం,ఆదిలక్ష్మి త్రిపర్ణ, బత్తుల పద్మావతిలు, జంగం రాజేంద్ర ప్రసాద్ శుక్రవారం తిరుమల ధర్మగిరిలోగల శ్రీ వెంకటేశ్వర వేద విజ్ఞాన పీఠంను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్‌పర్సన్, సభ్యులు విద్యార్థులు, ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వీరు పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సంఖ్యపై ఆరా తీసి, ఒత్తిడికి గురి చేయొద్దని తెలిపారు. వేదాధ్యయన, దివ్య ప్రబంధన అధ్యయన, ఆగమాధ్యాయన, పురోహిత్య అధ్యయన కోర్సుల విధి,విధానాలు అడిగి తెలుసుకున్నారు. వీరికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలపై ఆరా తీశారు, ఆట స్థలంలో ఏ క్రీడలకు ప్రాధాన్యతనిస్తున్నారు.

ఋగ్వేద పండితులు మొదలుకొని శాస్త్ర పండిట్ వరకు మొత్తం 18 విభాగాల వరకు ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని, ఆహారం, పరిశుభ్రత, రక్షణ విషయములో నిరంతరం పర్యవేక్షణ చేసి తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్ పర్సన్, సభ్యులు సీతారాం,ఆదిలక్ష్మి త్రిపర్ణ,పద్మావతిలు మాట్లాడుతూ సందర్శనలో తాము గ్రహించిన వివిధ సమస్యలను తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు,దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి నివేదిక రూపంలో అందించనున్నట్టు తెలిపారు. ఈ పర్యటనలో తిరుమల తిరుపతి దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విజయ లక్ష్మి తిరుపతి జిల్లా బాలల సంరక్షణ అధికారి శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నేడే ఇ-చెక్ అనే థీమ్‌తో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ : జిల్లా కలెక్టర్



చిత్తూరు, పెన్ పవర్ ఏప్రిల్18 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారం ను స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం గా ప్రకటించిందని,ఈ మాసం మూడో శనివారం పారిశుద్ధ్యం పరిశుభ్రతను పెంపొందించేందుకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం ను అందరి భాగస్వామ్యం తో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి మాసం మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ నిర్వహణపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖల జిల్లా అధికారులు,ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు,ఎంపీడీఓలకు తమ దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ప్రతి మాసం ఒక ఇతివృత్తంతో కార్యక్రమాల నిర్వహణ చేపట్టడం జరుగుతున్నదని,ఏప్రిల్ మాసంలో మూడవ శనివారమైన 19 తేదీన ఇ-చెక్ అనే ప్రధాన అంశంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇ-చెక్ అంటే అని మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాలలోని ఇల్లు దుకాణాలలో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పూర్తిగా సేకరించి రీ యూస్ చేయడం.ఇందుకు షాపులు, ఇళ్లల్లో ఉన్న ఎలక్ట్రానిక్ వేస్ట్ ను పూర్తిగా సేకరించాలన న్నారు. ఈ వేస్ట్ ని సేకరించేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు బాధ్యతలు అప్పగించడం జరిగిందనన్నారు. మన రోజు వారీ జీవితంలో స్వచ్ఛత అనేది భాగం కావాలనన్నారు.

ఇ చెక్ అనే అంశం నకు సంబంధించిన పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామ,వార్డు సచివాలయ పరిధిలో ప్రజా ప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి శాఖలో స్వర్ణ ఆంధ్రహ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహించాలని, ఇందుకు సంబంధించిన వివరాలను స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర యాప్‌లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## వైభవంగా గంగాభవాని అమ్మవారికి లక్ష కుంకుమార్చన





**కడప, పెన్ పవర్, మాధవరం ఏప్రిల్ 18 :** మండలంలోని మాధవరం-1 పంచాయతీ బంగారుపేటలో వెలసిన శ్రీశ్రీశ్రీ గంగాభవాని అమ్మవారి 33వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాయంత్రం 5 గంటల నుండి అమ్మ వారికి అత్యంత ప్రీతికరమైన లక్ష కుంకుమార్చన'(పుణ్యస్త్రీ వ్రతం), కార్యక్రమం వైభవంగా జరిగింది.అనంతరం పూజలో పాల్గొన్న పుణ్యస్త్రీలందరికి అమ్మవారి ప్రసాదంగా మంగళప్రదమైన గాజులు,పసుపు కుంకుమలు అందజేశారు.

## పెట్రోలు బంకు వద్ద అగ్నిమాపక వారోత్సవాలు



**పలమనేరు ఏప్రిల్ 18, (పెన్ పవర్) :** పట్టణంలోని పెట్రోలు బంక్ వద్ద అగ్నిమాపక శాఖ అధికారి మనోహర్ ఆధ్వర్యంలో శుక్రవారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 5వ రోజు భారత్ మరియు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులలో అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన చేపట్టారు. అదేవిధంగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నివారణ పద్ధతులను ప్రదర్శించి కరపత్రాలు అందజేశామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు మరియు సిబ్బంది పెట్రోల్ బంకుల యజమాన్యం వారి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మవరంలో బీసీ గర్జన బైక్ ర్యాలీ..





**ధర్మవరం పెన్ పవర్ ఏప్రిల్ 18 :** ధర్మవరంలో శుక్రవారం బీసీ నేతలు ర్యాలీ నిర్వహించారు. బీసీ గర్జన పేరుతో పట్టణంలోని యర్రగుంట సర్కిల్ నుంచి కదిరి రైల్వే గేటు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముదిగుబ్బ ఎంపిపి గొడ్డుమర్రి ఆది నారాయణ యాదవ్ బీసీ పేరుతో ఉన్న జెండాలు పట్టుకొని జయహో బీసీ అని నినాదాలు చేసుకుంటూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకర్ రావు, బీసీ సంక్షేమ సంఘం యువ అధ్యక్షులు క్రాంతి కుమార్, పార్టీలకు అతీతంగా ఉన్న బీసీ నేతలంతా ఐక్యంగా ర్యాలీలో పాల్గొని బీసీల ఐక్యతను చాటి చెప్పడం జరిగింది.

### మంత్రికి ఘన స్వాగతం పలికిన

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం, పెన్ పవర్, రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 18 :** జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా అనంతపురంలోని ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ లో జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్‌ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ జిల్లా ఎస్పీ ఎమ్మెల్యేలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం



**శ్రీకాళహస్తి,పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 18 :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దామని ఓబులాయపల్లి ప్రధానోపాధ్యాయుడు సాధిక్ భాష అన్నారు శ్రీకాళహస్తి రూరల్ మండలం ఓబులాయపల్లి ఎర్రంరెడ్డి పల్లి, రెడ్డిపల్లి ఓబులాయిపల్లి గిరిజన కాలనీల్లో గురువారం 6వ తరగతి ప్రవేశం కొరకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం నాణ్యమైన భోజనం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, స్కాలర్ షిప్‌లు ప్రభుత్వం అందిస్తుందన్నారు. నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత విద్యాబోధన ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు - ఈ సందర్భంగా 15 మంది విద్యార్థులు ఉన్నత పాఠశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం



**కమలాపురం పెన్ పవర్ ఏప్రిల్ 18 :** ఐదవ రోజు లో భాగంగా కమలాపురం అగ్నిమాపక కేంద్రం ఇంచార్జి ఆఫీసర్ ఏ. జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో కమలాపురం పట్టణం నందు గల సబ్ జైలు వారి ఆధ్వర్యంలో నిర్వహించుచున్న hp పెట్రోల్ బంక్ నందు పనిచేస్తున్న సిబ్బందికి కరపత్రాలు పంపిణి చేసి వారికీ అగ్నిప్రమాదం సంబవించినపుడు ఫైర్ ఎక్సటింగుషర్స్ ఏ విధంగా ఉపయోగించాలో డెమో ద్వారా చేసి చూపించడమైనది. ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపరెంటెండెంట్ D.గంగాధర్, పెట్రోల్ బంక్ నందు పనిచేస్తున్న సిబ్బంది, ప్రజలు, అగ్నిమాపక సిబ్బంది జె. శ్రీరాములు, D.సురేష్ బాబు, M. పురుషోత్తం, G. సంజయ్ కుమార్ పాల్గొనడమైనది నమస్కారం సార్ కమలాపురం అగ్నిమాపక కేంద్రం ఇంచార్జి ఏ. జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

## రవీంద్ర భారతిలో మూడు పుస్తకాల ఆవిష్కరణ.. సాహిత్య పురస్కారం ప్రదానం



**పలమనేరు ఏప్రిల్ 18, (పెన్ పవర్) :** ఈ నెల 20వ తేదీ ఆదివారం తెలంగాణ రాష్ట్రం హైదరాబాదు రవీంద్రభారతి లో మూడు పుస్తకాల ఆవిష్కరణ మరియు సాహిత్య పురస్కారం ప్రదానం కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు మలిశెట్టి శ్యాంప్రసాద్,పలమనేరు రచయితల సంఘం అధ్యక్షులు పలమనేరు బాలాజీ శుక్రవారం తెలిపారు.ఎమ్మెస్సార్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తరపున నిర్వహించిన జాతీయస్థాయి కథల పోటీలో బహుమతి పొందిన కథలతో కథా ప్రపంచం 2024, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి నవల సాక్షాత్కారం, పలమనేరు బాలాజీ కవితా సంపుటి "లోపలేదో కదులుతున్నట్టు" మూడు పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమంతో బాటు మలిశెట్టి శ్యాంప్రసాద్ స్మారక సాహిత్య పురస్కారాన్ని కథా రచయిత కవి జుజ్జురి వేణుకు అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కథల పోటీలో బహుమతి పొందిన రచయితలకు నగదు బహుమతితో పాటు సన్మాన కార్యక్రమాలు కూడా ఉంటాయని తెలిపారు. సుప్రసిద్ధ సాహితీవేత్తలు వాడ్రేవు చినవీరభద్రుడు (విశ్రాంత ఐఏఎస్ అధికారి)యాకూబ్, ఎ.కె. ప్రభాకర్, తాయమ్మ కరుణ, విమల,కె.పి.అశోక్ కుమార్ తదితరులు పాల్గొంటారని, సాహిత్యాభిమానులు, రచయితలు,కవులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని నిర్వాహకులు తెలిపారు.అలాగే పలమనేరు డిగ్రీ కళాశాలలో పనిచేసిన దివంగత కెమిస్ట్రీ అధ్యాపకులు మలిశెట్టి సీతారాం స్మారకార్థం ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో కథల పోటీ నిర్వహిస్తున్నట్లు ఏడాదికి ఒకరికి సాహిత్య పురస్కారాన్ని అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## వీధి డ్రామాలతో వైసిపి కుట్ర : టిడిపి బీసీ విభాగం



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 18 :** గత ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకం చేతిలో రావు దెబ్బ తిన్న వైసిపి నాయకులు ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వీధి నాటకాలతో కుట్రలకు పాల్పడుతున్నారని. తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం నాయకులు ఆరోపించారు. స్వతహాగా నాస్తికుడు, హిందూ ద్వేషి అయిన కరుణాకర్ రెడ్డి వంటి వారు టిటిడి గోశాల పైన, చేస్తున్న విషపూరితమైన కుట్రలను పటావందలు చేయడానికి, భక్తులలో ఉన్న అనుమానాలను నివృత్తి చేయడానికి గోశాల వద్దకు చేరుకున్న ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే లకు, నాయకులకు సంఘీభావంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. ఇంటి ముందు హౌస్ అరెస్ట్ డ్రామాలు ఆడుతూ, ఫేక్ రాజకీయం చేస్తున్న భూమనకు గోశాలకు వెళ్ళడానికి పోలీసులు అనుమతి ఇచ్చినప్పటికీ ఫేక్ నాటకాలు ఆడటం, వెయ్యి మందితో గోశాలకు వెళ్తే గోవులు బెదిరిపోతాయని, లిమిటెడ్ గా వెళ్ళాలని పోలీసులు చెప్తున్నా వినకుండా, ఎవరూ ఆపకపోయినా రోడ్డు మీద దొర్లుతూ భూమన హై డ్రామా అడటాన్ని హిందూ సమాజం గమనించిందని తెలిపారు. జగన్ మార్గదర్శకత్వంలో ఫేక్ డ్రామాలు ఆడుతున్న భూమన కరుణాకర్ రెడ్డి గోశాలకు వెళ్లేందుకు అభ్యంతరం లేదని ఎస్పీ హర్షవర్ధన్ రాజు చెప్పినప్పటికీ, భూమన కుటుంబం, పార్ట్ టైం నటి రోజా తదితరులు ఫేక్ డ్రామాలు ఆడటం ఆపాలని హితవు పలికారు. ధర్మ విరుద్ధమైన ప్రవర్తనతో గత కొన్ని రోజులుగా టిటిడి వ్యవహారాలపై అసత్య ఆరోపణలు చేస్తున్న వైసిపి వారికి గోశాలలోని వాస్తవాలను చూపెడతామని ఎన్డీయే కూటమి ఎమ్మెల్యేలు భూమన, ఇతర నాయకులను ఆహ్వానించినప్పటికీ, వారికి వచ్చే దమ్ము లేక వీధుల్లో పొర్లుతూ నాటకాలాడి పలాయనం చిత్తగించారని ఆరోపించారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కారక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : కలెక్టర్ రాజకుమారి గణియా

**(3వ పేజీ తరువాయి)** జాబితాపై రసీదు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పనికిరాని పరికరాలకు సంబంధిత ఏజెన్సీ వారు వెలకట్టి నగదు మొత్తాన్ని అందజేస్తారన్నారు. స్పెషల్ అధికారులందరూ సంబంధిత మండలాల్లో చురుకుగా పాల్గొని స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో అందర్నీ భాగస్వాములు చేసే బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని, వాటి పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.


## హక్కుల సాధనం కోసం బీసీలు ఐక్యత





**(3వ పేజీ తరువాయి)** చేశారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించింది వైసిపి ప్రభుత్వమేనని వారు దుయ్యబట్టారు. బీసీల పిల్లలను సాధ్యమైనంత వరకు ఉన్నత చదువులు చదివించాలని అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అంతేకాకుండా బీసీలు రాజకీయాల్లో రాణించాలని వారు పిలుపునిచ్చారు. ఇలాంటి సభలు అప్పుడప్పుడు నిర్వహించి బీసీ సంఘం ఐక్యతను చాటాలని తెలిపారు. రాష్ట్ర బీసీ సంఘం మహిళ అధ్యక్షురాలుగా సంకారపు జయ శ్రీ ఎంపిక కావడం సంతోషిస్తూ వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కీర్తిశేషులు ఎన్టీ రామారావు 33 శాతము రిజర్వేషన్ కల్పించిన ఘనత వారిదే అని తెలిపారు. పోరాటాలు కొద్దికొద్దిగా ఆత్మస్థైర్యాన్ని ఇస్తాయని తెలిపారు. బీసీలంతా ఏకమైతే నే ఏ సమస్యనైనా తప్పక సాధించుకోగలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గిర్రాజరవి, పోలా ప్రభాకర్, డాక్టర్ వివేక్ కుల్లాయప్ప, గుడ్డు మరి ఆదినారాయణ యాదవ్ ముత్తుకూరు బీబీ, నాగూర్ హుస్సేన్ తో పాటు వందలాదిమంది నియోజకవర్గము నుండి రాష్ట్ర నుండి బీసీ సంఘం నాయకులు, కుల బాంధవులు పాల్గొన్నారు.

## ధర్మవరం అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్నాం



**(3వ పేజీ తరువాయి)** ఎంతో అవసరం. మీడియా ఈ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయడం వల్లే, అర్హతలున్నవారు, అవసరమైన వాటిని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అంబటి అరుణశ్రీ, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్ర శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేస్, అంబటి సతీష్, కంచం లీలావతి, గిర్రాజ్ నగేష్, శ్యామ్ రావు, ఎర్రజోడు లోకేష్, మైనార్టీ నాయకులు కృష్ణాపురం జమీర్, వీర నారప్ప, చిగిచెర్ల ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతరాయం లేకుండా కరెంట్ సరఫరా : బొజ్జల



**శ్రీ కాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 18 :** ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. రేణిగుంట మండలం ఎల్లమండ్యం వద్ద నూతనంగా నిర్మించిన రేణిగుంట సబ్ డివిజన్ నూతన భవనాన్ని ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. సాధారణ వినియోగదారులు, రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తామన్నారు.

## స్వర్ణాంధ్ర ...స్వచ్ఛ ఆంధ్ర



**అనంతపురం పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 18 :** అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి శుక్ర వారం సాయంత్రం అన్ని శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.

## అనుమానం....ఆపై భార్య గొంతు కోసిన భర్త



**పల్నాడు పెన్ పవర్ ఏప్రిల్ 18 :** క్రోసూరు చెంచు కాలనీ లో దారుణం బ్లేడ్ తో భార్య గొంతు కోసిన భర్త. భార్య మంగమ్మ పై అనుమానంతో గొంతు కోసిన భర్త చర్ల శ్రీనివాస్. పరిస్థితి విషమం, సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నాటు సారాపై దాడి... ఒక మహిళపై కేసు : ఎక్సైజ్ పోలీసులు



**ధర్మవరం పెన్ పవర్ ఏప్రిల్ 18 :** ధర్మవరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోగల ధర్మవరం మండలంలోని నేలకోట తండా ఓబుల్ నాయన పల్లి తండా గ్రామాలలో నాటు సారాయిపై ధర్మవరం ఎక్సైజ్ సిఐ చంద్రమణి దాడులను నిర్వహించారు. ఈ దాడులలో నేలకోట తండాలో కత్రోత్ దుంది భాయ్ అనే మహిళ దగ్గర రెండు లీటర్ల నాటు సారాయి దొరకడంతో ఆమెపై కేసు నమోదు చేసి రిమాండ్కు పంపడం జరిగిందని సీఐ తెలిపారు. అదేవిధంగా ఓబులాయనపల్లి తండా కొండ ప్రాంతంలో 120 లీటర్ల నాటు సారాయి తయారీకి ఉపయోగపడే పులియబెట్టిన వాసులు ధ్వంసం చేసి ఓబులాయనిపల్లికి చెందిన కిరణ్ నాయకులు ఇన్వాల్వ్ చేసి కేసు కట్టడం జరిగిందని తెలిపారు. అలాగే గ్రామాలలో ప్రజలకు నాటు సారా పై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. నాటు సారాను తయారు చేయడం అమ్మడం కూడా చట్టరీత్యా నేరమని వారికి తెలుపుతూ హెచ్చరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఎక్సైజ్ చూపెట్టెంట్ గోవిందా నాయక్, అనంతపురం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్, పుట్టపర్తి ఈఎస్టిఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్, సికేపల్లి ఎక్సైజ్ చప్పిన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ చాంద్ బాషా సిబ్బంది పాల్గొన్నారు.



## చలివేంద్రాలు పెట్టారు.. నీళ్లు పోయడం మరిచారు



**శ్రీకాళహస్తి , పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 18 :** వాతావరణ కాలుష్యం, వాతావరణ సమతుల్యత, ఓజోన్ పొర కి హెరీల్ పడడం వంటి కారణాల వలన ప్రతి సంవత్సరం ఎండలు పెరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ పెరిగిన ఎండల కారణంగా పిల్లల నుండి పెద్దల వరకు ఇంటి నుండి బయటకు వచ్చేందుకు వణికిపోతున్నారు. తప్పని సరి పరిస్తుతుల్లో ఎండను సైతం లెక్క చేయకుండా కొందరు వారి ముఖ్యమైన కార్యక్రమాల కోసం మండే ఎండల్లో కూడా బయటకు వస్తున్నారు. ఆ ఎండల దాటికి డబ్బున్నోళ్లు దాహార్దిని తీర్చుకుంటున్నారు. కానీ చేతిలో చిల్లిగవ్వ కూడా లేని పేదలు, బీదలు మాత్రం ఎక్కడ గుక్కెడు నీళ్లు దొరుకుతాయా, దాహార్దిని తీర్చుకుందామా అని అటు ఇటు తిరుగాడుతున్నారు.

అటువంటి పేదల కష్టాలను గుర్తించిన కొందరు పెద్ద మనసున్న మహరాజులు, ప్రభుత్వ అధికారులు, స్వచ్చంద సంస్థల వారు, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చలివేంద్రాలను ఏర్పాటు చేసారు. మంచి మనసున్న మహారాజులకు శతకోటి ధన్య వాదములు తెలుపుకుంటున్నాడు పేదోడు. కానీ చలివేంద్రాలను పెట్టిన వారు, అందులో నీళ్లు ఉండేలా చూస్తే చాలా బాగుంటుంది. ఎందుకంటే, ఏదో పేపర్ కి న్యూస్ ఇవ్వడానికో, లేకుంటే ఏదో ఒక ఛానల్ కి న్యూస్ ఇవ్వడానికో చలివేంద్రాలను పెట్టి ఉంటే, చాలా చాలా బాధాకరం. మీరు మండే ఎండల్లో, పేదోడికి గుక్కెడు నీళ్లు ఇచ్చేందుకు చలివేంద్రాన్ని పెట్టి ఉంటే తప్పకుండా అందులో నీరు ఉండేలా. చూసుకోవాలని, అలా చేసే పెద్ద మనసు చలివేంద్రం ఏర్పాటు చేసిన పెద్దలందరికీ ఉందని పేదోడు ఎదురుచూస్తున్నాడు. మనసున్న మహారాజుల్లారా కాస్త ఈ చిన్న సమస్యను పట్టించుకుని, మీరు ఏర్పాటు చేసిన చలివేంద్రాల్లో నీరు ఉండేలా చూడండి అయ్యల్లారా...

## గుడ్ ఫ్రైడే రోజు.. క్రైస్తవులకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం చంద్రబాబు : ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం, పెన్ పవర్ ఏప్రిల్ 18 :** క్రైస్తవులు ఎంతో పవిత్రంగా భావించే గుడ్ ఫ్రైడే రోజు.. పాస్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు గుడ్ న్యూస్ చెప్పారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. పాస్టర్ల గౌరవవేతనం విడుదలకు ముఖ్యమంత్రి చంద్రబాబు గుడ్ ఫ్రైడే రోజు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈనేపథ్యంలో అర్బన్ నియోజకవర్గంలో పాస్టర్లు ఎమ్మెల్యే దగ్గుపాటిని ప్రత్యేకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పాస్టర్లంతా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రకటనపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు.

2024 మే నుంచి నవంబర్ వరకు గౌరవ వేతనం విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఒక్కొక్క పాస్టర్ కు రూ. 35,000 చొప్పున పాస్టర్స్ అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో క్రైస్తవులకు, పాస్టర్స్ కు స్వర్ణ యుగం వస్తుందన్నారు. త్వరలోనే సబ్సిడీ లోన్స్, విదేశీ విద్య, జెరూసలేం యాత్ర వంటివి అమలవుతాయన్నారు. గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి క్రైస్తవులను కేవలం ఓటు బ్యాంక్గా మాత్రమే చూశారన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు క్రైస్తవులను అన్ని విధాలుగా ఉన్నత స్థితికి చేర్చాలన్న లక్ష్యంతోనే హామీలు ఇచ్చారన్నారు. అందుకనుగుణంగా ఒక్కో హామీని అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, పాస్టర్ లు, నాయకులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీ శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**తిరుపతి పెన్ పవర్ ఏప్రిల్ 18 :** న్యూఢిల్లీలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో మే 11 నుంచి 19వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. మే 10న సాయంత్రం అంకురార్పణం జరుగనుంది.బ్రహ్మోత్సవాల ముందు మే 6వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం (ఆలయ శుద్ధి) నిర్వహిస్తారు. మే 11వ తేదీ ఉదయం 6 నుండి 8.07 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8 నుండి 9 గంటల వరకు, రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు వాహన సేవలు జరుగనున్నాయి. మే 20వ తేదీన సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు పుష్పయాగం నిర్వహిస్తారు.

**బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :**

11-05-2025 ఉదయం-ధ్వజారోహణం, రాత్రి-పెద్దశేష వాహనం.

12-05-2025 ఉదయం-చిన్నశేష వాహనం, రాత్రి-హంస వాహనం.

13-05-2025 ఉదయం-సింహ వాహనం, రాత్రి- ముత్యపు పందిరి వాహనం.

14-05-2025 ఉదయం-కల్పవృక్ష వాహనం, రాత్రి-సర్వభూపాల వాహనం.

15-05-2025 ఉదయం-మోహినీ అవతారం, సాయంత్రం - కల్యాణోత్సవం, రాత్రి - గరుడ వాహనం.

16-05-2025 ఉదయం-హనుమంత వాహనం, రాత్రి-గజవాహనం.

17-05-2025 ఉదయం-సూర్యప్రభ వాహనం, రాత్రి-చంద్రప్రభ వాహనం.

18-05-2025 ఉదయం-రథోత్సవం, రాత్రి-అశ్వ వాహనం.

19-05-2025 ఉదయం-చక్రస్నానం, రాత్రి- ధ్వజావరోహణం.

## శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి : జిల్లా ఎస్పీ



**ఆర్ సి ఇంచార్జి, యర్రగొండపాలెం, పెన్ పవర్ ఏప్రిల్ 18 :** పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి, పెద్దారవీడు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ శుక్రవారం ఉదయం తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని, స్టేషన్ లోని వివిధ గదులను పరిశీలించి, పరిసరాలు ఎల్లప్పుడూ ఆహ్లాదంగా ఉండే విదంగా చూడాలని సూచించారు. అక్కడ సిబ్బందితో సమావేశము నిర్వహించి స్టేషన్ పరిధిలో నేర మరియు శాంతి భద్రతల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా ఎటువంటి నేరాలు జరుగుతున్నాయి, వాటిని నియంత్రించటానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో ఆరాతీసి, నేరాల కట్టడికి తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు తెలియజేసారు.సిబ్బంది విధినిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని, ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. విచారణలో ఉన్న కేసుల యొక్క పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి తెలుసుకున్నారు. దర్యాప్తులో ఉన్న కేసులలో సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలన్నారు. మహిళలు, చిన్నారుల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలియచేసినారు.

స్టేషన్ పరిధిలో గ్రామాలలో పోలీస్ అధికారులు తరచూ పర్యటిస్తూ అక్కడి సమస్యలను పరిష్కరించి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని, దొంగతనాలు, గొడవలు నివారణ కొరకు పాత నేరస్తుల, చెడు నడత వారి యొక్క కదలికలపై నిఘా ఉంచాలని, ప్రతిరోజు విజిబుల్, ఫ్రెండ్లీ పోలిసింగ్ నిర్వహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇతర శాఖల సమన్వయముతో ప్రత్యేక రోడ్డు భద్రత చర్యలను తీసుకోవాలని, రహదారులపై గతంలో ఎక్కువగా ప్రమాదాలు సంభవించిన ప్రాంతాలను బ్లాక్ స్పాట్లగా గుర్తించి, డేంజర్ బోర్డులను ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు జరగకుండా వాహనాలకు రేడియం స్టిక్కర్స్ అతికించుకునే విధంగా వాహనదారులకు మరియు ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై గ్రామాలలో కూడా అవగాహన కల్పించాలని,మరియు అధికారులకు పలు సూచనలు చేశారు. నేరాల నియంత్రణ మరియు శాంతిభద్రతల దృష్ట్యా మార్కాపురం చెందిన ఎన్ ఎస్ కాలేజీ వ్యవస్థాపకుడు నాదెండ్ల చంద్రమౌళి అందజేసిన డ్రోన్ కెమెరాను జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు, నేరాల నియంత్రణ కొరకు, శాంతిభద్రత దృష్ట్యా ఉపయోగించాలని జిల్లా ఎస్పీ సూచించారు. మార్కాపురంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పి యు. నాగరాజు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, వైపాలెం సిఐ ప్రభాకర్, ఎస్సై అనిల్ కుమార్ మరియు సిబ్బంది ఉన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం నిత్యాన్న దానానికి పది టన్నుల కూరగాయలు వితరణ




**పలమనేరు ఏప్రిల్ 18, (పెన్ పవర్) :** పట్టణ కూరగాయల మార్కెట్ మండి యజమాని ఏ.కె.ఆర్. రెడ్డప్ప రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానానికి పది టన్నుల కూరగాయలను తమ సొంత నిధులతో శుక్రవారం పంపించారు. ఈ సందర్భంగా రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ.. పలమనేరు కాపు పల్లి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఈ కూరగాయలను స్వామివారి నిత్యాన్న దానానికి పంపించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని, ఈవిధంగా స్వామివారి సేవ చేసుకునే భాగ్యం దొరికినందుకు తమ జన్మ ధన్యమైందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఇందులో శ్రీవారి సేవకులు కాపుపల్లి రవీంద్రారెడ్డి మిత్రబృందం కిషోర్ స్వామి, సోమశేఖర్ నాయుడు, బాబు పాల్గొన్నారు.





**కడప, ఏప్రిల్ 18, (పెన్ పవర్) :** కడప నగరంలోని 34వ డివిజన్ 133వ బూత్ ఇంచార్జ్ దస్తగిరి వివాహ వేడుకల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్న టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

### - ప్రధానోపాధ్యాయులు సాధిక్ భాష




**శ్రీకాళహస్తి,పెన్ పవర్,ప్రతినిధి, ఏప్రిల్18 :** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు సాధిక్ భాష తెలిపారు. శ్రీకాళహస్తి రూరల్ మండలం ఓబులాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆరవ తరగతి ప్రవేశం కొరకు జిల్లా పరిషత్ ఓబులాయిపల్లి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఎర్రం రెడ్డి పల్లి, రెడ్డిపల్లి, ఓబులాయిపల్లి గిరిజన గ్రామాల్లో పర్యటించి విద్యార్థులను తల్లిదండ్రులను కలిసి ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాధిక్ భాష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నారని, ఉచిత మధ్యాహ్న భోజన పథకం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, స్కాలర్షిప్లు అందిస్తున్నారని, నాణ్యమైన విద్య కొరకు ప్రభుత్వ పాఠశాలలోనే ప్రవేశం పొంది ఉన్నత విద్యలు అభ్యసించాలని తల్లిదండ్రులను, విద్యార్థులను కోరారు. ఎర్రమరెడ్డిపల్లి, రెడ్డిపల్లి, ఓబులాయిపల్లి గిరిజన కాలనీల నుండి ప్రాథమిక పాఠశాల విద్యార్థులను సుమారు 15 మంది విద్యార్థులను ఉన్నత పాఠశాలలో ప్రవేశం కొరకు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీ కాళహస్తి మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్, సిఆర్పి ధన శేఖర్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చైనాలో రోడ్లపై పరుగులు పెడుతున్న సెల్ఫ్ డ్రైవింగ్ స్కూటర్లు



**అంతర్జాతీయం, పెన్ పవర్ ఏప్రిల్ 18 :** స్కూటర్పై కూర్చొని ఎక్కడికైనా వెళ్లాలనుకుంటే, లొకేషన్ సెట్ చేస్తే చాలు మిగతా పనంతా స్కూటర్ చేస్తుంది. డెలివరీ పర్సన్స్ అవసరం లేకుండా ఏదైనా వస్తువులు డెలివరీ చేసుకునే అవకాశం.

## గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రకాశం జిల్లా డీఈఓ కిరణ్ కుమార్ గీసిన మరో చిత్రం




**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 18 :** ప్రకాశం జిల్లా విద్యాశాఖాధికారి అత్తోటి కిరణ్ కుమార్ పర్వ దినాల సందర్భంగా అద్భుత చిత్రాలు గీయటంలో సిద్ధహస్తునిగా, చిత్ర కళాకారునిగా గుర్తింపు పొం దారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కొని కిరణ్ కుమార్ మహా శివుని అద్భుతమైన చిత్రాన్ని గీసి తనలో దాగివున్న చిత్రకళను బహిర్గతం చేశారు. ఆ తర్వాత రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మరో అందమైన ఆకర్షణీయమైన చిత్రాన్ని రూపొందించి ముస్లిం సోదరులతో శభాష్ అనిపించుకున్నారు. కాగా గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకొని డీఈవో కిరణ్ కుమార్ యేసు ప్రభువు ఆకృతిని చిత్రీకరించారు. ప్రసార మాధ్యమాల ద్వారా కిరణ్ కుమార్ గీసిన చిత్రాన్ని వీక్షించిన క్రైస్తవ సోదరులు కిరణ్ కుమార్ కు ధన్యవాదాలు తెలుపుతూ ఆయనలో దాగి ఉన్న చిత్రకళను ప్రశంసిస్తున్నారు. మతసామరస్యాన్ని పాటిస్తూ, భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం ఉన్నదని తన చిత్ర కళ ద్వారా నిరూపిస్తున్న కిరణ్ కుమార్ అభినందనీయులు. ఇలాగే పండుగలు ,ఉత్సవాలను పురస్కరించుకొని మరికొన్ని అద్భుతమైన చిత్రాలు గీసి చిత్రకళా రంగానికి వైభవం తెచ్చి పెట్టాలని పలువురు విద్యావేత్తలు కోరుతూ ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి అత్తోటి కిరణ్ కుమార్ కు అభినందనలు తెలుపుతున్నారు.

## మూలన పడిన మూడు చక్రాల సైకిళ్లు...

### ఇబ్బంది పడుతున్న వృద్ధులు, దివ్యాంగులు...
### దాతలను అవమానిస్తున్న అధికారులు...



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 18 :** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తులనే కాకుండా దాతలను కూడా అధికారులు అవమానిస్తున్నారు. దాతలు ఎంతో భక్తితో భక్తుల కోసం అనేక విరాళాలను అందిస్తున్నారు. వాటి నిర్వహణపై అధికారులు, సిబ్బంది శ్రద్ధ చూపక పోవడంతో మూలన పడుతున్నాయి. ఆలయానికి వచ్చే వృద్ధులు, దివ్యాంగుల కోసం దాతలు మూడు చక్రాల సైకిళ్లను అందజేస్తున్నారు. వాటి ద్వారా కుటుంబ సభ్యులు వృద్ధులు, దివ్యాంగులను ఆలయంలోకి తీసుకెళ్లి దర్శనం చేయిస్తున్నారు. ఇందుకోసం ఆలయం వద్ద ప్రైవేటు వ్యక్తులు కూడా ఉన్నారు. భక్తుల కోసం దాతలు అందజేసిన మూడు చక్రాల సైకిళ్లు మరమ్మతులకు గురై మూలన పడుతున్నాయి. వాటి నిర్వహణ పట్ల అధికారులు శ్రద్ధ చూపడం లేదు. మరమ్మతులకు గురైన వాటిని ఎక్కడపడితే అక్కడ పడేస్తున్నారు. జ్ఞాన ప్రసూనాంబ అతిథి గృహం కింద భాగంలో కొన్ని మూడు చక్రాల సైకిళ్ళు వృధాగా ఉన్నాయి. అంతేగాకుండా ఆలయ ఆవరణలో కూడా మరికొన్నిచోట్ల వృధాగా పడేశారు. చిన్నపాటి మరమ్మతులు చేస్తే భక్తులకు అనుకూలంగా ఉంటుంది. దేవస్థానం వాటిని కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలి. లేదా దాతలను సంప్రదించి కొత్త వాటిని కొనుగోలు చేయాలి. అటువంటి చర్యలు చేపట్టడం లేదు. అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని ఆలయా నికి వచ్చే వృద్ధులు, దివ్యాంగుల కోసం మూడు చక్రాల సైకిళ్లను ఏర్పాటు చేయాలి. దాతలు ఇచ్చిన మూడు చక్రాల సైకిళ్లను మరమ్మతు చేసి అందుబాటులోకి తీసుకురావాలి.

## ఏపీలో ఎస్సీ వర్గీకరణకు సై..
## మూడు గ్రూపులుగా 59 కులాలు!

**అమరావతి, పెన్ పవర్ ఏప్రిల్ 18 :** ఏపీలో ఎస్సీ వర్గీకరణ వైపు ప్రభుత్వం స్పష్టమైన అడుగులు వేస్తోంది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణకు ఒక కమిషన్ ఏర్పాటు చేసింది. ఆ నివేదిక ప్రకారం ఇప్పుడు ఎస్సీ వర్గీకరణకు సిద్ధపడుతోంది. వర్గీకరణకు సంబంధించి ఆర్డినెన్స్ జారీచేసింది ఏపీ ప్రభుత్వం. దాదాపు 30 ఏళ్ల తర్వాత ఇది అమల్లోకి వచ్చింది. గవర్నర్ ఆమోదంతోనే ఈ గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఈ వర్గీకరణ ద్వారా 59 ఉప కులాలకు లబ్ధి చేకూరనుంది. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 కింద కులాల వారిగా రిజర్వేషన్లు కేటాయించారు. రాష్ట్రాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని వర్గీకరణ అమలు చేస్తారు. ఇప్పటికే దీనికి సంబంధించిన నివేదికను రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. ఎస్సీ వర్గీకరణకు జై కొట్టిన తొలి రాష్ట్రంగా గుర్తింపు సాధించింది ఏపీ ప్రభుత్వం. దీంతో మిగతా రాష్ట్రాల్లో సైతం ఒత్తిడి పెరుగుతోంది. వీలైనంత త్వరగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలన్న డిమాండ్ వినిపిస్తోంది.

**అన్ని అడ్డంకులు దాటుకొని.. :** దాదాపు మూడు దశాబ్దాల తర్వాత అన్ని అడ్డంకులు దాటుకొని ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చింది. రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో, న్యాయశాఖ కార్యదర్శి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. దీంతో వెంటనే రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ 2025 అమల్లోకి వచ్చింది. కొత్త నియామకాలు, ఉద్యోగాల పదోన్నతులు, విద్యాసంస్థల్లో ప్రవేశాలకు ఇది వర్తిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లోని బ్యాక్ లాగ్ పోస్టులను వర్గీకరణ ద్వారా వర్తింపజేస్తారు. అయితే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు, కేంద్ర ఆధీనంలో ఉన్న సంస్థలకు ఇది వర్తించదు. కేవలం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఈ వర్గీకరణ ఫలాలు అందుతాయి.

**దశాబ్దాల నిరీక్షణ తర్వాత.. :** ఎస్సీ వర్గీకరణ అనేది దశాబ్దాలుగా వినిపిస్తున్న మాట. అయితే గత ఏడాది ఆగస్టులో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే రాష్ట్రాలకు ఎస్సీ వర్గీకరణ పై రాజ్యాంగపరమైన అధికారం ఉందని తెలిపింది. ఆయా వర్గాల వెనుకబాటుతనం ఆధారంగా నిర్ణయం తీసుకోవచ్చని తెలిపింది. వెంటనే సీఎం చంద్రబాబు రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేస్తామని ప్రకటించారు. దీనికోసం విశ్రాంత ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజాన్ మిశ్రా నేతృత్వంలో ఒక కమిషన్ ఏర్పాటు చేశారు. ఈ కమిషన్ రాష్ట్రమంతా తిరిగి ప్రజల నుంచి వినతులు స్వీకరించింది. ఉద్యోగాల భర్తీ, ప్రమోషన్లు, పథకాల అమలును పరిశీలించింది. ఐదు నెలల పాటు అధ్యయనం చేసిన తరువాత ఈ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి 360 పేజీల నివేదిక ఇచ్చింది. ఆ నివేదికను ప్రభుత్వం వెంటనే ఆమోదించింది.

**ఆ కులాలకు రిజర్వేషన్లు ఇలా.. :** ఏపీలో ఎస్సీ వర్గీకరణ జరిగితే 59 ఉపకులాలకు లబ్ధి చేకూరనుంది. షెడ్యూల్డ్ కులాలన్నింటికీ విద్య, ఉద్యోగాల్లో సమాన హక్కులు కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశం. గ్రూప్ 1 కింద రెల్లి, ఉప కులాలుగా 12 ను చేర్చి ఒక శాతం రిజర్వేషన్, గ్రూప్ 2 కింద మాదిగ, 18 కులాలను చేర్చి 6.5 రిజర్వేషన్, గ్రూప్ 3 కింద మాల, 29 కులాలను చేర్చి 7.5 రిజర్వేషన్ కేటాయించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం.. రాష్ట్రాన్ని ఒక యూనిట్ గా తీసుకొని వర్గీకరణ అమలు చేస్తారు. భవిష్యత్తులో జనాభా లెక్కలు మారితే.. జిల్లాను యూనిట్ గా తీసుకుని చేర్పులు మార్పులు చేస్తారు.

## పంజాబ్ పేలుళ్ల నిందితుడ్ని అరెస్టు చేసిన అమెరికా పోలీసులు




జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) మోస్ట్‌వాంటెడ్ లిస్ట్‌లో ఉన్న ఓ గ్యాంగ్‌స్టర్ అమెరికాలో పట్టుబడ్డాడు. పంజాబ్ లోని 14 గ్రనేడ్ దాడులతో సంబంధం ఉన్న హ్యాపీ పాసియాను అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకొన్నట్లు ఓ ఆంగ్ల వార్తా సంస్థ వెల్లడించింది. గత ఏడు నెలల్లో పంజాబ్ లో మొత్తం 16 గ్రనేడ్ దాడులు జరిగాయి. వీటిల్లో 14 ఘటనల్లో పాసియా హస్తం ఉంది. ముఖ్యంగా పోలీస్ పోస్టులు, ప్రార్థనా మందిరాలు, పేరున్న వ్యక్తుల ఇళ్ల పై, ఇటీవల బీజేపీ నేత మనోరంజన్ కాలియా గృహం పైనా దాడులు జరిగాయి. వీటిని దర్యాప్తు చేయగా హ్యాపీ పాసియా పేరు బయటకు వచ్చింది. ఈ ఏడాది ప్రారంభంలో ఎన్ఐఏ బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ ఉగ్ర సంస్థకు చెందిన నలుగురిపై కేసులు పెట్టారు. ఈ జాబితాలో పాసియా పేరుతోపాటు పాక్‌కు చెందిన హర్విందర్ సింగ్ సంధు అలియాస్ రిండా కూడా ఉన్నారు. 'ఈ దాడులకు రిండా, హ్యాపీ పాసియా రూపుకల్పన చేసినట్లు మా దర్యాప్తులో తేలింది. ఈ దాడుల కోసం రోహన్ మిషా, విశాల్ మిషాలను నియమించుకొన్నారు. వీరే దాడులు నిర్వహించారు" అని ఎన్ఐఏ నాడు ఓ ప్రకటనలో పేర్కొంది. 2024లో ఛండీగఢ్ లో గ్రనేడ్ దాడికి సంబంధించి జనవరి 22న యూపీ, పంజాబ్, ఉత్తరాఖండ్‌లో మొత్తం 16 చోట్ల ఈ సంస్థ తనిఖీలు నిర్వహించింది. మాజీ పోలీస్ అధికారి జేఎస్ చాహల్ ఇంటిపై దాడి కేసుకు సంబంధించి ఎన్ఐఏ ప్రత్యేక న్యాయస్థానం పాసియా పేరిట నాన్‌బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఈ దాడికి పాసియానే పేలుడు పదార్థాలు, ఆయుధాలు, నిధులను సమకూర్చినట్లు పేర్కొంది.

## కొమరోలు మండలంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

### ఏసుప్రభుకు సిలువ వేయబడిన రోజును గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటున్న క్రైస్తవులు
### భారీ ర్యాలీ నిర్వహించిన క్రైస్తవ సోదరులు సోదరీమణులు







**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 18 :** కొమరోలు మండలంలోని క్రైస్తవ సోదరులు శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఏసుప్రభువుకు సిలువ వేయబడిన రోజును క్రైస్తవులు గుడ్ ఫ్రైడేగా జరుపుకున్నారు. ఆ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల నుంచి తరలివచ్చిన క్రైస్తవ సోదరులు సోదరీమణులు కొమరోలు మండలం గోపానిపల్లిలోని సీఎస్ఐ చర్చి వద్దకు చేరుకున్నారు. అక్కడ సిఎస్ఐ చర్చి ఫాదర్ లు రెవరెండ్ సతీష్ ,రమేష్ ,జయానందం ల ఆధ్వర్యంలో చర్చిలో ప్రార్థన కార్యక్రమాల ముగించుకొని అక్కడి నుంచి భారీ ర్యాలీగా సిలువను మోస్తూ కొమరోలు లోని ఆర్సిఎం చర్చికి చేరుకున్నారు .ఏసుప్రభు సిలువ వేయబడిన సందర్భంగా ఏడు శుభవర్తమానాలు ప్రజలకు అందించారు.

వాటిని జ్ఞాపకం చేసు కుంటూ సిలువ వేయబడిన ఏసు ప్రభువును కొండ గోల్గోపా వద్దకు చేర్చే సందర్భంలో దారి పొడవునా 14 మజిలీలు ఏర్పాటు చేసి ఆ మజిలీలలో ఏసు ప్రభువును తీవ్రంగా హింసించారు. ఆ సంఘటనలను జ్ఞాపకం చేసుకుంటూ గోపానిపల్లె సి ఎస్ ఐ చర్చి వద్ద నుంచి కొమరోలు లోని ఆర్సీఎం చర్చి వరకు దారి పొడవునా 14 మజిలీలు ఏర్పాటు చేశారు. ఆ మజిలీలలో సిలువ మోస్తూ నిలబడిన క్రైస్తవ సోదరులను కొరడాలతో కొట్టి హింసించే సన్నివేశాలను నిర్వహించారు. వందలాదిమంది క్రైస్తవ సోదరులు సోదరీమణులు ర్యాలీగా బయలుదేరడంతో ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం లేకుండా క్రైస్తవ సోదరులు రోడ్డుకు ఒకవైపు నడుస్తూ వాహనదారులకు సహకరించారు .క్రైస్తవులు నిర్వహించిన ర్యాలీని కొమరోలు పోలీసులు పర్యవేక్షించారు. ఆ కార్యక్రమంలో సీయోను మందిరం, యెహోవా మందిరం ఫాదర్లు జాన్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు. ఆర్.సి.యం చర్చిలో చర్చి ఫాదర్ రెవరెండ్ జోసెఫ్ ఆధ్వర్యంలో ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించగా జోసెఫ్ ఏసు ప్రభువు జీవిత చరిత్రను, ఆయన సిలువ వేయబడిన పరిస్థితులను, ఏసుప్రభు ప్రజలకు ఇచ్చిన సందేశాన్ని వివరిస్తూ సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. అనంతరం ప్రార్థన కార్యక్రమాలకు హాజరైన క్రైస్తవులకు భోజన వసతి కల్పించారు.

## హసనాపురంలో పశువుల నీటి తొట్లకు భూమి పూజ



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 18 :** కొమరోలు మండలం తాటిచెర్ల పంచాయతీలోని హసనాపురం గ్రామంలో శుక్రవారం పశువుల నీటి తొట్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో పశువులకు తాగునీటి సౌకర్యం కొరకు ప్రభుత్వం నీటి తొట్లను మంజూరు చేసింది, అందులో భాగంగా హసనాపురం గ్రామానికి మంజూరైన నీటితోట్ల నిర్మాణాలకు శుక్రవారం ఆ కార్యక్రమానికి ఏపీ ఓ మహాలక్ష్మి దేవి అధ్యక్షత వహించగా, ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని భూమి పూజ కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంగా ఎంపీడీవో మస్తాన్వలి మాట్లాడుతూ వేసవి కాలంలో పశువులు తాగునీటి ఎద్దడికి గురికాకుండా ఉండేందుకు ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నీటి తొట్లను నిర్మిస్తున్నదని అని చెప్పారు .కావున పశుపోషకులు నీటి తొట్లను సద్వినియోగం చేసుకొని పశువులకు తాగునీరు అందించాలని ఆయన కోరారు. బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన నీటి తొట్లను సకాలంలో నిర్మించి, పశు పోషకులకు, పశువులకు సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడంతోపాటు పశువులకు కూడా తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమని అంటూ ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఫీల్డ్ అసిస్టెంట్ బాలసుబ్బయ్య, హస్నాపురం గ్రామ టిడిపి నాయకులు ,కార్యకర్తలు మేకల నరసింహ, బొమ్మని శ్రీను, పాల్వాది వెంకటేశ్వర్లు, పిట్ల నారాయణ, సిహెచ్ రంగయ్య ,బాల వెంకటరెడ్డి, బక్కయ్య, శ్రీకాంత్, శ్రీనివాసులు, రవి తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి జనాలతో అట్లాడొద్దు : ఎస్సై అనూక్





**పొన్నలూరు, పెన్ పవర్ ఏప్రిల్ 18 :** స్థానిక పోలీస్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనదారులకు రోడ్డు ప్రమాధాలపై ఆటో ట్రాక్టర్ డ్రైవర్‌లకు ఎస్సై కె అనూక్ శుక్రవారం అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిమితికి మించి మనుషులను ఆటోలలో పోగాకు ట్రాక్టర్ లలో గమ్యస్థానాలకు చేర్చటంలో విఫలమవుతున్నారని, కూలి పని చేసుకుంటూ జీవనం చేస్తున్న వారి జీవితాలతో ఆటలాడుకోవద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని వ్యవసాయ కూలీ పనులకు వెళ్లే వారిని పరిమితంగా ఎక్కించుకోవాలని సూచించారు, ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు, ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ నియమనిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని నియమాలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

ప్రతి ఒక్కరూ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## దేశానికి ఆదర్శంగా నిలిచేలా బెట్టింగ్ వ్యతిరేక విధానం తెస్తాం

### - మంత్రి నారా లోకేశ్



**అమరావతి, పెన్ పవర్ ఏప్రిల్ 18 :** ఏపీలో బెట్టింగ్ యాప్స్‌ను నిషేధించాలని యూట్యూబర్ అన్వేష్ చేసిన ట్వీట్‌కు మంత్రి నారాలోకేశ్ స్పందించారు. 'బెట్టింగ్ యాప్ల జీవితాలను నాశనం చేస్తున్నాయి. జూదానికి బానిసైన వందలాది మంది హృదయ విదారక కథలను వింటున్నా. వీటిని ఆపేయాలి. నిరంతర అవగాహన, కఠినంగా వ్యవహరించడమే దీనికి దీర్ఘకాలిక పరిష్కారం. దేశానికే ఆదర్శంగా నిలిచేలా బెట్టింగ్ వ్యతిరేక విధానాన్ని రూపొందించేందుకు కృషి చేస్తున్నాం' అని నారా లోకేష్ పేర్కొన్నారు.

## మే 1 నుంచి శాటిలైట్ టోల్ విధానం



**ఢిల్లీ :** శాటిలైట్ ఆధారిత టోల్ విధానం అమలుపై కేంద్రం క్లారిటీ ఇచ్చింది. మే 1 నుంచి దేశవ్యాప్తంగా అమలు చేయడంపై ఇంకా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని స్పష్టం చేసింది. ప్రస్తుత ఫాస్టాగ్ ఆధారిత టోల్ విధానం స్థానే శాటిలైట్ టోల్ విధానాన్ని మే 1 నుంచే అమలు చేయబోతున్నారంటూ కొన్ని మీడియా సంస్థలు వార్తలు ప్రచురించాయి. దీనిపై కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటన ప్రకారం.. ఫీజు వసూలుకు టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆపే అవసరం లేకుండా ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ విధానాన్ని తొలుత ఎంపిక చేసిన టోల్‌ప్లాజాల వద్ద అమరుస్తారు. ఇందులో ఏఎన్‌పీఆర్‌తో పాటు ఫాస్టాగ్ కలగలిపి సేవలందిస్తారు. అంటే ఏఎన్‌పీఆర్ కెమెరాలు వాహనం నంబర్ ప్లేట్లను గుర్తిస్తే.. వాహనాలు ఆగకుండానే ఫాస్టాగ్ రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ ద్వారా టోల్ వసూలు చేస్తారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఇ-నోటీసులు జారీ చేస్తారు. ఫాస్టాగ్ రద్దు, పెనాల్టీలు విధిస్తారు. ఎప్పటి నుంచి అమలు చేయాలనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఆ శాఖ తెలిపింది.

## వాక్ఫ్ బోర్డ్ సవరణ నల్ల చట్టాన్ని వ్యతిరేకిస్తూ ముస్లింలు నిరసన



**శ్రీ కాళహస్తి. పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 18 :** శ్రీకాళహస్తి పట్టణంలో రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ సవరణ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నల్ల చట్టాన్ని వ్యతిరేకిస్తూ వామపక్షాలు ముస్లిం సంఘాలు చేసిన నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న వరల్డ్ హ్యూమన్ రైట్స్ తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ మహమ్మద్ అబ్దుల్ కలాం, దేశంలో ముస్లింలకు అన్యాయం చేసే వాక్స్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి జేఏసీ శ్రీకాళహస్తి పట్టణంలో పెద్ద మసీదు వద్ద నిరసన తెలియజేసిన వామపక్ష ప్రతిపక్ష పార్టీలు. ముస్లిం నాయకులు.

## భానుడి భగభగా.. బండారం దగదగా..



అంతర్జాతీయ మార్కెట్‌లో రికార్డు స్థాయికి బంగారం ధర
అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ ధర 3,300 డాలర్లు
10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.99,700
రూ.లక్షకు చేరువలో 10 గ్రాముల బంగారం ధర
బంగారం ధరలపై అంచనాలు పెంచుతున్న గోల్డ్‌మన్ శాక్స్
ఈ ఏడాది చివరికి పసిడి ధర రూ.1.25లక్షలు చేరే చాన్స్

## మైదుకూరు వనిపెంట ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్లో ఇంటి దొంగల గుట్టురట్టు..!!


**కడప, పెన్ పవర్ ఏప్రిల్ 18 :** ఎర్రచందనం మాయం కేసులో 15 మందిపై అభియోగాలు నమోదు. 2021 జనవరి 29న వనిపెంట ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఏసీబీ అధికారుల తనిఖీలు.
49 టన్నుల ఎర్రచందనం మాయమైనట్టు గుర్తించిన అధికారులు.
అప్పటినుంచి సాగిన విచారణ..!!
తాజాగా 15 మందిపై అభియోగాలు నమోదు చేసిన ఏసీబీ.
అప్పటి డివిజనల్ డిఎఫ్ఓ నాగార్జున రెడ్డి తో పాటు 9 మంది బీట్ ఆఫీసర్లు, 4 సెక్షన్ ఆఫీసర్లు, ఒక రేంజ్ ఆఫీసర్, జూనియర్ అసిస్టెంట్‌పై అభియోగాలు.

## ఎలాన్ మస్క్‌కు ప్రధాని మోదీ ఫోన్ కాల్



టారిఫ్‌ల విషయంలో భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలోని డోజ్ విభాగ అధిపతి, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ తో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ లో చర్చలు జరిపారు. సాంకేతికత, నూతన ఆవిష్కరణల్లో భాగస్వామ్యం గురించి వారు చర్చించారు. ఇదే విషయాన్ని మోదీ తన అఫీషియల్ సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్‌తో పలు అంశాలపై మాట్లాడా. ఈ ఏడాది ఆరంభంలో వాషింగ్టన్‌లో భేటీ సందర్భంగా చర్చకు వచ్చిన అంశాలనూ మేం ప్రస్తావించాం. సాంకేతికత, ఆవిష్కరణ రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న ప్రాముఖ్యతపై చర్చించాం. ఈ రంగాల్లో అమెరికాతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు భారత్ కృతనిశ్చయంతో ఉంది" అని మోదీ రాసుకొచ్చారు.

## కృష్ణవేణి కేసులో దాచేపల్లి సిఐ పొన్నూరు భాస్కర్‌కు మెమో జారీ చేసిన కోర్ట్



**పల్నాడు, పెన్ పవర్ ఏప్రిల్ 18 :** కృష్ణవేణి కేసులో దాచేపల్లి సిఐ పొన్నూరు భాస్కర్‌కు మెమో జారీ చేసిన కోర్ట్ గురజాల కోర్టు న్యాయమూర్తితో సోషల్ మీడియా యాక్టివిస్ట్ పాలేటి కృష్ణవేణి ఆవేదన. దాచేపల్లి సిఐ పొన్నూరు భాస్కర్ నన్ను ఇబ్బంది పెట్టారు. నిన్న సాయంత్రం హైదరాబాదులో 05:10 నిమిషాలకు నన్ను అదుపులోకి తీసుకున్నారు అక్కడి నుంచి దాచేపల్లి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చారు. రాత్రి తినడానికి నాకు ఆహారం కూడా ఏమి పెట్టలేదు.. మూడున్నరకి కొంత ఆహారం పెట్టారు. మేము చెప్పినట్టు వినకపోతే సిఐ భాస్కర్ కేసులు పెడతామని బెదిరించారు నా భర్త రాజ్ కుమార్ పైన గంజాయి కేసు పెడతామని బెదిరించారు... నీ వల్ల దేశానికి ఏంటి ఉపయోగం అని సిఐ భాస్కర్ నన్ను వేధించాడు. నీకు ఎవరైనా డబ్బులు ఇస్తున్నారా అని టార్చర్ చేశారు. ఈ పోస్టులు వెనక పార్టీ నాయకులు ఎవరెవరు ఉన్నారో చెప్పమని ఇబ్బంది పెట్టారు పార్టీ నాయకుల పేర్లు చెప్పమనిబలవంతం చేశారు. దీని వెనుక ఎవరూ లేరని న్యాయమూర్తి చెప్పిన కృష్ణవేణి పోలీసులు పైన కంప్లైంట్ ఇస్తావా అని అడిగిన న్యాయమూర్తి.. ఇస్తానని చెప్పిన కృష్ణా వేణి. స్టేట్మెంట్ రికార్డ్ చేయాలని న్యాయమూర్తిని కోరిన కృష్ణవేణి తరఫున న్యాయవాది. కృష్ణవేణి నుంచి స్టేట్మెంట్ రికార్డ్ చేసుకున్న న్యాయమూర్తి. వాదన సందర్భంగా దాచేపల్లి స్టేషన్ గేట్లకు బేడిలతో తాళాలు వేసిన విజువల్స్ న్యాయమూర్తికి చూపించిన న్యాయవాది. దాచేపల్లి సిఐ పొన్నూరు భాస్కర్ కు మెమో జారీ చేసిన కోర్ట్.

# లిక్కర్ స్కామ్... అందరూ డూమ్మాలే

**విజయవాడ, ఏప్రిల్ 18, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో లిక్కర్ స్కాం నిందితులు సిఐడీని అసుల లెక్క చేయడం లేదు. స్కాంలో కీలక నిందితులుగా చెబుతున్న ఒక్కరంటే ఒక్కరు కూడా ఇప్పటి వరకూ పోలీసుల ఎదుట విచారణకు హాజరు కాలేదు. చాలా మమందిని విచారణకు పిలుస్తూ నోటీసులు జారీ చేస్తున్నారు. కానీ పోలీసుల నోటీసుల్ని అందుకని వాటిని గౌరవించిన వారు ఒక్కరూ లేరు. తమకు ముందుగా నిర్ణయించిన పనులు ఉన్నాయని తాము .. మీరు చెప్పిన తేదీల్లో రాలేమని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. విజయసాయిరెడ్డికి సీఐడీ సాక్షిగా నోటీసులు జారీ చేసింది. ఆయన పద్దెనిమిదో తేదీన హాజరు కావాల్సి ఉంది. అయితే తాను పదిహేడునే వస్తానని సీఐడీ అధికారులకు సమాచారం ఇచ్చారు. హఠాత్తుగా గురువారం ఉదయం అనివార్య కారణాలతో తాను రావడం లేదని సమాచారం ఇచ్చారు. సీఐడీ అధికారులు ఈ సమాచారాన్ని సీరియస్ గా తీసుకుంటారో లేదో కానీ.. ఆయన కోసం శుక్రవారం ఎదురు చూసే అవకాశాలు ఉన్నాయి. లిక్కర్ స్కాంలో మరో నిందితుడిగా ఉన్న మిథున్ రెడ్డికి కూడా సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. శనివారం విచారణకు రావాలని మిథున్ రెడ్డికి సీఐడీ సిట్ నోటీసులు పంపింది. ఆయనకు రిలీఫ్ ఇవ్వడానికి హైకోర్టు నిరాకరిస్తే సుప్రీంకోర్టుకెళ్లారు. అక్కడ ముందస్తు బెయిల్ లభించింది. విచారణకు సహకరించాలని సుప్రీంకోర్టు చెప్పింది. కానీ మిథున్ రెడ్డి మాత్రం శనివారం తనకు చాలా పనులు ఉన్నాయని.. ఆ పనుల్లో సీఐడీ విచారణ లేదని అంంటున్నారు. రాజ్ కసిరెడ్డి కోసం సీఐడీ సిట్ అధికారులు హైదరాబాద్‌లో వెదుకుతు న్నారు. ఆయన ఇళ్లు, కార్యాలయాలతో సహా బంధువుల ఇళ్లలోనూ సోదాలు చేశారు. అయితే ఆయన దొరకలేదు. ఆయనకు నాలుగోసారి నోటీసులు జారీచేశారు. హైకోర్టులో అరెస్టు నుంచి రక్షణ లభించనప్పటి నుండి రాజ్ కసిరెడ్డి పరారీలో ఉన్నారు. రాజ్ కసిరెడ్డికి ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఆయన దేశం దాటిపోయే అవకాశాలు దాదాపుగా ఉండవు. అంతకు ముందే ఆయన విదేశాలకు వెళ్తే ఏమీ చేయలేరు..కానీ ఆయన ఎక్కడున్నారో కూడా ఎవరికీ తెలియదు.లిక్కర్ స్కాం చాలా సీరియస్ ఇష్యూ అని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అయితే దర్యాప్తు సంస్థల్లో మాత్రం అంత దూకుడు కనిపించడం లేదు. నోటీసులు జారీ చేస్తున్నారు కానీ.. ఒక్కరంటే ఒక్కరూ హాజరు కాకపోవడం.. దర్యాప్తు సంస్థలు కూడా అతం సీరియస్ గా తీసుకోకపోవడం చర్చనీయాంశమవుతోంది.




**సీబీఐకి కేసు**

ఆంధ్రప్రదేశ్‌లో మద్యం విధానం పేరుతో జరిగింది ఘోరమైన దోపిడీ అని టీడీపీ మొదటి నుంచి ఆరోపిస్తోంది. మద్యం విధానం మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకుని చీప్ లిక్కర్ ను అత్యంత ఎక్కువ ధరలకు అమ్ముతూ ప్రజల్ని నిలువు దోపిడీ చేశారని అనేక సార్లు మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో ఒక్క పాత బ్రాండ్ అమ్మకానికి లేదు. అన్నీ వైసీపీ నేతల డిస్టిలరీల్లో తయారయ్యే ఊరూపేరూ లేని మద్యాన్ని అమ్మారు. టార్గెట్లు పెట్టి మరీ అమ్మించారు. వాటిలో విష రసాయనాలు ఉన్నాయని నివేదికలు వచ్చినా పట్టించుకోలేదు. నగదు లావాదేవీలు మాత్రమే జరిపారు. మద్యం దుకాణాల్లో వైసీపీ నేతలు మాత్రమే ఉన్నారు. మద్యం తయారీ , రవాణా, అమ్మకాలు మొత్తం వైసీపీ గుప్పిట్లో ఉన్నాయి. మద్యం ఎవరు తయారు చేశారు..ఎవరి గుప్పిట్లో తయారీ ఉంది.. వంటి వివరాలన్నీ బయటకు వచ్చాయి. స్వయంగా ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి కూడా గతంలో బయట పెట్టారు. ఇప్పటికే కేంద్రానికి లెక్క లేనన్ని ఫిర్యాదులు అందాయి. ఆధారాలతో సహా టీడీపీ ఫిర్యాదు చేసింది. రఘురామ స్వయంగా ల్యాబుల్లో మద్యాన్ని టెస్టులు చేయించి రిపోర్టులు కేంద్రానికి సమర్పించారు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు ఫిర్యాదు చేశారు. గతంలో ప్రముఖ మద్యం కంపెనీలు కూడా .. కేంద్రానికి ఫిర్యాదు చేశాయి. గడిచిన ఐదేళ్లలో వివిధ శాఖల్లో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని కోరినట్లు తెలిపారు. దీంతోపాటు విద్యుత్ సెక్టార్‌లో స్మార్ట్ మీటర్లు, %ౖూా%ల్లో భారీ కుంభకోణాలు జరిగినట్లు బీజేపీ నేతలు చంద్రబాబుకు సూచించినట్లు చెప్పారు. సాంఘీక సంక్షేమ శాఖలోనూ అవినీతి జరిగిందని, వైసీపీ అవినీతిపై సీబీఐ, ఈడీలకు ఫిర్యాదు చేస్తామని బీజేపీ నేతలు వెల్లడించారు. లిక్కర్ స్కామ్‌పై విచారణ జరపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు ఆమె లేఖ రాశారు. ఈ మేరకు.. లిక్కర్ పేరుతో వైసీపీ నేతలు జేబులు నింపుకున్నారని, ఏపీలో నాణ్యమైన లిక్కర్ అందించాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. పురందేశ్వరి ప్రధానంగా లిక్కర్ కేసుపైనే దృష్టి పెట్టారు. వైసీపీ ప్రభుత్వం ఓడిపోగానే బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా ఉన్న వాసుదేవరెడ్డి పారిపోయే ప్రయత్నం చేశారు. తనతో పాటు చాలా రికార్డుల్ని తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆయన దొరికిపోయారు. ఆయనపై ఇప్పటికే సీఐడీ కేసు నమోదయింది. రైల్వే సర్వీస్‌కు చెందిన ఆయనను వైసీపీ నేతలు ఏపీకి పిలిపించి.. ఆయన కేంద్రంగానే మద్యం దందా చేశారు. వేల కోట్ల ఈ మద్యం స్కాంలో మొత్తం వాసుదేవరెడ్డినే ప్రధాన పాత్రధారి అనే అనుమానాలు . అయితే ఆయన కేవలం సంతకాలకే పరిమితమని.. కొంత కమిషన్ ఇచ్చి మిగతా అంతా నాటి ప్రభుత్వ పెద్దలే తీసుకునేవారని ఆయన సీఐడీ అధికారులకు వాంగ్మూలం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. తన జీవితం కూడా పూర్తిగా జైలుకు పరిమితమవుతుందన్న అంచనాతో ఆయన మొత్తం వివరాలు బయట పెట్టేందుకు సిద్ధమయ్యారని అయన అప్రూవర్ గా మారుతున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఏపీలో ఐదేళ్ల పాటు సాగిన దోపిడీ వ్యవహారం అంతా పూసగుచ్చినట్లుగా వివరించి... అసలు నిందితుల్ని జైలుకు పంపి.. తాను బయటపడేందుకు ఏపీబీసీఎల్ మాజీ ఎడీ వాసుదేవరెడ్డి సిద్ధమయ్యారని అంటున్నారు. ఏపీలో దర్యాప్తు సంస్థలు లిక్కర్ కేసుపై దర్యాప్తు చేస్తే.. అది కక్షసాధింపుగా ప్రచారం చేస్తారు. కానీ సీఐడీ విచారణలో వాసుదేవరెడ్డి వద్ద దొరికిన సాక్ష్యాలకు.. తమ వద్ద ఉన్న సాక్ష్యాలతో సీబీఐ విచారణచేయిస్తే.. అసలు కింగ్ పిన్ దొరికిపోతారని టీడీపీ నేతలు భావిస్తున్నారు. తాము కక్షసాధింపులకు పాల్పడ్డారనే అపవాదు రాకుండానేరుగా సీబీఐ విచారణకు సిఫారసు చేసే అవకాశాలు ఉన్నాయి. బీజేపీ నేతలు కూడా ఇదే స్కాంలో విచారణ కోసం పట్టుబడుతూండటంతో.. చంద్రబాబు కూడా సీబీఐకి అప్పగిస్తేనే మంచిదన్న ఆలోచనకు వచ్చినట్లుగా చెబుతున్నారు. అదే సమయంలో.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ తోసంబంధం ఉన్న అరబిందో శరత్ చంద్రారెడ్డి కంపెనీ కూడా ఈ స్కామ్‌లో కీలక పాత్ర పోషించినట్లుగా ఇప్పటికే పత్రాలు బయటకు వచ్చాయి. అనుకున్నట్లుగా జరిగితే జగన్మోహన్ రెడ్డి పై సీబీఐ ఫ్రెష్ కేసులు రెడీ చేయడం ఖాయమేనని అనుకోవచ్చు.

# యాక్టివ్ పాలిటిక్స్ లోకి విజయసాయి


**నెల్లూరు ఏప్రిల్ 18, పెన్ పవర్:** రాజకీయ సన్యాసం తీసుకుంటానని స్వయంగా ప్రకటించి వైసీపీకి రాజీనామా చేసిన ఆపార్టీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజకీయ పునరాగమనంపై ఏపీ రాజకీయాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కేంద్రంలోని బీజేపీ పెద్దలతో సన్నిహిత సంబంధాలు ఉన్న విజయసాయిరెడ్డి ప్రస్తుతం వ్యవసాయం చేసుకుంటున్నారు.అయితే విజయసాయిరెడ్డి ఇన్నాళ్లూ పొలిటికల్ కెరియర్ పై ఆడిన దోబూచులాటకు అతి త్వరలోనే ఎండ్ కార్డ్ పడే అవకాశం ఉంది. సాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఇప్పటికే షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 22వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేస్తారు. వచ్చే మే నెల 9న ఎన్నిక నిర్వహిస్తారు. విజయసాయిరెడ్డి..రాజ్యసభ సస్పెన్స్ ఎపిసోడ్ విషయంలో ఓ స్పష్టత రానుంది. ఎందుకంటే వైసీపీకి, ఎంపీ పదవికి రాజీనామా చేసిన తర్వాత తాను వ్యవసాయం చేసుకుంటానని సాయిరెడ్డి చెప్పినా బీజేపీ నుంచి ఆయన కచ్చితంగా రాజ్యసభకు వెళ్తారనే టాక్ రాజకీయవర్గాల్లో తెగ జరుగుతోంది. ఇటీవల కొద్ది రోజుల క్రితం మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా ఇదే తరహాలో కామెంట్ చేయడంతో మరింత ఆసక్తికరంగా మారింది.ఈ విషయమై ఇప్పటి వరకు బీజేపీ మాత్రం ఎలాంటి ప్రకటనగానీ..మాటగానీ మాట్లాడలేదు. కానీ కమలం పార్టీలో కూడా ఇవే తరహా గుసగుసలు, చర్చలు తెగ వినిపిస్తున్నాయంట. దీంతో సాయిరెడ్డి రాజ్యసభకు వెళ్లడం ఖాయమనే టాకే చాలా మందిలో వ్యక్తమవుతోందట. వాస్తవానికి వైసీపీకి రాజీనామా చేసిన సమయంలోనే విజయసాయిరెడ్డి బీజేపీలో చేరతారని ప్రచారం జరిగింది. కానీ, ఆయన అప్పట్లో ఆ ప్రచారాన్ని ఖండించారు.దక్షిణ భారతదేశంలో బలపడాలని చూస్తున్న బీజేపీ.. ఏపీలో వీలైనంత ఎక్కువ మందిని సమీకరించుకోవాలని ప్లాన్ చేస్తోందన్న టాక్ నడుస్తోంది. దీంతో విజయసాయిరెడ్డిని బీజేపీలో చేర్చుకుని ఆయన రాజీనామా చేసిన స్థానం నుంచే మళ్లీ రాజ్యసభకు పంపాలని కమలం పార్టీ ప్లాన్ చేస్తోందన్న టాక్ రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది. ఆయనను బీజేపీలో చేర్చుకుని ఏపీలో వైసీపీ అసమ్మతి నేతలను పార్టీలోకి లాగాలని బీజేపీ ప్లాన్ చేస్తోందట.అంతేకాదు..ఈ ప్రాంతంలో పలుకుబడి ఉన్న నేతలను పార్టీలో చేర్చుకుని వచ్చే ఎన్నికల నాటికి ప్రధాన పోటీదారుగా అవతరించాలని కమలం పార్టీ ప్రణాళికలు రచిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే టీడీపీని, జనసేనను విపరీతంగా విమర్శించిన సాయిరెడ్డికి రాజ్యసభ టిక్కెట్ ఇస్తామని బీజేపీ చెబితే దానికి కూటమి అధినేత అయిన చంద్రబాబు ఒప్పుకుంటారా లేదా అన్న చర్చ జరుగుతోంది. ఒకవేళ ఓకే చెప్తే బీజేపీ తరపున విజయసాయిరెడ్డి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉందంటూ రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.వైసీపీలో ఉండగా, విజయసాయిరెడ్డిపై అనేక ఆరోపణలు వచ్చాయి. వాటిపై ఓ పక్క సిట్..మరో పక్క సీఐడి విచారణ కొనసాగుతోంది. లిక్కర్ స్కాంలో తనకు సంబంధం లేదని, ఆ స్కాంలో కర్త, కర్మ, క్రియ అంతా వైసీపీ నేత కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటూ అప్పట్లోనే పెద్ద బాంబు పేల్చారు విజయసాయిరెడ్డి. ఇలా వైసీపీ నేతలను ఇరికించేలా ప్రకటనలు చేయడం వెనుక ప్రత్యేక వ్యూహం ఉందని రాజకీయ విశ్లేషకులు అనుమానిస్తున్నారు.గత ప్రభుత్వంలో చోటుచేసుకున్న కుంభకోణాలపై తాను సహకరిస్తానని కూటమి ప్రభుత్వానికి సంకేతాలివ్వడం..ఇవన్నీ తాను బీజేపీలో చేరేందుకు చేస్తున్న వ్యూహాల్లో భాగమే అన్న చర్చ నడుస్తోంది. అయితే ఈనెల 17న మరోసారి సిట్ ముందు విచారణకు హాజరుకాబోతున్న విజయసాయిరెడ్డి విచారణ తర్వాత ఆరోజు ఏ బాంబు పేల్చుతారో అన్న ఉత్కంఠ కూడా ఉంది. మొత్తానికి విజయసాయిరెడ్డి యూటర్న్ తీసుకొని యాక్టీవ్ పాలిటిక్స్ లోకి వస్తారా లేదా అన్నది కొద్దిరోజుల్లోనే తేలిపోనుందనే టాక్ ఏపీ రాజకీయాల్లో నడుస్తోంది.



# తంబళ్లపల్లిలో తమ్ముళ్ల డిష్యూం.. డిష్యూం

**తిరుపతి, ఏప్రిల్ 18, పెన్ పవర్:** అన్నమయ్య జిల్లా టీడీపీలో వర్గ విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. కొంతకాలంగా రెండువర్గాల మధ్య నివురుకప్పిన నిప్పులా ఉన్న వర్గ విభేదాలు ఇప్పుడు రచ్చకెక్కడం జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిగ్గా మారాయి.జిల్లా ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఎదుటే ఢీ అంటే ఢీ అంటూ రెండువర్గాలకు చెందిన తెలుగు తమ్ముళ్లు ఘర్షణకు దిగారు. తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన టీడీపీ శ్రేణుల సమావేశానికి మంత్రి జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఓవైపు మాజీ ఎమ్మెల్యే శంకర్ వర్గీయులు, మరోవైపు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్ర రెడ్డి వర్గీయులు పోటాపోటీగా నినాదాలు చేశారట. అయితే రెండు వర్గాలకు ఎంతగా నచ్చజెప్పినప్పటికీ వారు వినకపోవడంతో మంత్రి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారంట. ఈ వివాదాన్ని టీడీపీ హై కమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది.తంబళ్లపల్లి టీడీపీలో వర్గ విభేదాలు ఎందుకొచ్చాయి? సొంతపార్టీలోనే ఒకరంటే మరొకరికి పడని పరిస్థితి ఎందుకు వచ్చిందనేది ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిగ్గా మారింది. ఈ వివాదం ఎందుకు మొదలైంది..? ఎక్కడ మొదలైందనేది ఓసారి చూస్తే ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా, ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో కొనసాగుతున్న అసెంబ్లీ నియోజకవర్గం తంబళ్లపల్లి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాల్లో 12 చోట్ల టిడిపి విజయం సాధించగా..పుంగనూరు, తంబళ్లపల్లి ఈ రెండు స్థానాలను మాత్రం కోల్పోయింది.పుంగనూరులో వైసీపీ నుంచి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విజయం సాధించగా%ౌ%తంబళ్లపల్లిలో పెద్దిరెడ్డి స్వయాన సోదరుడు ద్వారకనాథ రెడ్డి విజయం సాధించారు. 2014లో టీడీపీ తరపున శంకర్ యాదవ్ ఇక్కడ ఎమ్మెల్యేగా గెలుపొందగా..2019, 2024 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు వైసిపి ఈ స్థానాన్ని దక్కించుకుంది. అప్పటి వరకు నియోజకవర్గ టిడిపి ఇంన్చార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ టికెట్ ఆశించినా జయచంద్ర రెడ్డి అనే కొత్త నేతకు టికెట్ ఇవ్వడంతో ఆయన 10వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత జయ చంద్రా రెడ్డి, శంకర్ యాదవ్ మధ్య విభేదాలు మొదలయ్యాయట.ఎన్నికల తర్వాత తంబళ్లపల్లి వ్యవహారం టీడీపీ అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారిందట. శంకర్ యాదవ్, జయ చంద్రారెడ్డిలు ఇద్దరు ఒకే పార్టీలోనే ఉన్నా రెండు వర్గాలుగా విడిపోవడంతో కొంత సమస్యగా మారింది. ఇద్దరూ తమ వర్గాలను అదుపులో పెట్టే ప్రయత్నం చేసినప్పటికీ అప్పుడప్పుడూ వారు బలప్రదర్శనకు ప్రయత్నిస్తూనే ఉన్నారంట.దీంతో ఇద్దరు నేతల మధ్య రాజీ కుదిరించేందుకు పార్టీ అధిష్టానం ప్రయత్నిస్తోంది. అన్నమయ్య జిల్లా మంత్రిగా ఉన్న రాంప్రసాద్ రెడ్డి తంబళ్లపల్లి వ్యవహారాన్ని చెక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్టీ కోసం ఇద్దరూ కలిసి పనిచేయకపోతే అధిష్టానం కఠిన చర్యలు తీసుకుంటుందని పార్టీ పెద్దలు సర్ధిచెప్పే ప్రయత్నం చేస్తున్నారంట. ఈ వ్యవహారాన్ని చిలికి చిలికి గాలివానలాగా మార్చొద్దని పార్టీ కోసం ఇద్దరూ సర్దుకుపోవాలని సూచిస్తున్నారంట. తంబళ్లపల్లిలో పార్టీని గాటిన పెట్టేందుకు టిడిపి అధిష్టానం సీరియస్ గా ప్రయత్నిస్తోంది.

# టెట్ తో కలిసి డీఎస్సీ




**విజయవాడ, ఏప్రిల్ 18, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈసారి డీఎస్సీని పక్కా ప్రణాళికతో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అందుకు తగ్గట్టుగానే ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. ఈసారి దరఖాస్తులను రెండు విభాగాలుగా స్వీకరించబోతున్నారని తెలుస్తోంది. డీఎస్సీకి అప్లై చేయాలనుకునే వాళ్లు కచ్చితంగా కొన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలి. లేకుంటే తప్పులో కాలు వేస్తారు. అంతే కాకుండా అన్ని సర్టిఫికెట్లు కూడా స్కాన్ చేసి పెట్టుకోవాలి. దరఖాస్తు టైంలోనే వాటిని అప్‌లోడ్ చేయాలి. సాధారణంగా డీఎస్సీలో విజయం సాధించిన తర్వాత పోస్టింగ్ తీసుకునే టైంలో సర్టిఫికేట్ల వెరిఫికేషన్, పాఠశాల ఎంపికను పూర్తి చేస్తారు. కానీ ఈసారి ముందుగానే పాఠశాల ఎంపికను ఇస్తున్నారు. డీఎస్సీకి దరఖాస్తు చేసుకునే టైంలోనే మీరు ప్రభుత్వం, పురపాలక, పంచాయతీరాజ్, ఆదర్శపాఠశాలలు, ఏపీఆర్జేసీ, సంక్షేమ శాఖ నిర్వహించే పాఠశాల్లో దేనిలో ఆసక్తి చూపిస్తారో చెప్పాల్సి ఉంటుంది. దీనికి ప్రయార్టీ ఇస్తారు. దీని ఆధారంగా మీరు డీఎస్సీలో ఎంపికైన తర్వాత పోస్టింగ్ ఇస్తారు. తర్వాత మార్చుకోవడానికి వీలు ఉండదు. దీన్ని డీఎస్సీ అప్లికేషన్ పార్ట్ ఏలో పెడుతున్నారు. ఇక పార్ట్ బీలో మీ వివరాలు నమోదు చేసి సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఏడో తరగతి నుంచి బీఈడీ వరకు అన్ని సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాలి. దీంతోపాటు కుల, పీహెచ్, ధ్రువీకరించే సర్టిఫికెట్లను కూడా సిద్ధం చేసుకోవాలి. అందుకే ముందుగానే వీటిని సిద్ధం చేసుకోవడం ఉత్తమం అని అధికారులు చెబుతున్నారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత రెవెన్యూ ఆఫీసులు కిక్కిరిసిపోతాయని అంటున్నారు. ముందుగానే అప్లై చేసుకొని సద్ధంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. మొదటి నుంచి చెబుతున్నట్టుగానే 16,347 ఉద్యోగాలతో నార్మల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తారు. ఈ మధ్య ప్రకటించిన 2,260 ప్రత్యేక విద్య టీచర్ పోస్టులను తర్వాత భర్తీ చేస్తారు. ఈ రెండింటిని కలపడం లేదని ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ప్రిపేర్ అయ్యేందుకు స్పెషల్ బీఈడీ విద్యార్థులకు సమయం ఇచ్చేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వారం రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్న ప్రభుత్వం 45 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయనుంది. టెట్ పెట్టి చాలా కాలం అవుతున్నందున రెండూ కలిపి నిర్వహించాలని డిమాండ్ అభ్యర్థుల నుంచి వస్తోంది. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం డీఎస్సీ మాత్రమే నిర్వహించాలని చూస్తోంది. ఇప్పటికే ఆలస్యమైనందున రెండింటినీ కలిపే ఆలోచన లేనట్టుగానే చెబుతోంది.

# గోశాలలో ఏం జరుగుతోంది...

**తిరుమల, ఏప్రిల్ 18, పెన్ పవర్:** తిరుమల గోశాలలో భారీ సంఖ్యలో ఆవులు చనిపోయాయని వైసీపీ ఆరోపణలు చేస్తుంటే అలాంటివి జరగలేదని టీటీడీతోపాటు , కూటమి నేతలు స్పష్టం చేస్తున్నారు. తిరుమలలో ఉన్న శ్రీవెంకటేశ్వర గోసంరక్షణ శాలను 1956లో ఏర్పాటు చేశారు. గోవులను రక్షించేందుకు, తిరుమలలో వినియోగించే పాలు ఇతర ఉత్పత్తుల కోసం ఇక్కడ ఈ గోశాలను ఏర్పాటు చేశారు. దీని నిర్వహణ కోసం 2004లో శ్రీ వెంకటేశ్వర గోసంరక్షణ ట్రస్టును ఏర్పాటు చేశారు. దీన్ని మొదట డైరీ ఫామ్‌గా స్టార్ట్ చేశారు. తిరుపతికి సమీపంలో 400 ఎకరాల్లో ఉందీ గోశాల. ఈ గోవులకు సంబంధించిన పూర్తి బాధ్యతలు టీటీడీ చూసుకుంటుంది. ఇప్పుడు 200లకుపైగా ఆవులు ఉన్నాయనే మరో మూడు వందలు రాబోతున్నట్టు టీటీడీ అధికారులు చెబుతున్నారు. వాటి సంరక్షణకు మాత్రం పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్టు టీటీడీ చెబుతోంది. ఇక్కడి ఆవుల పరిరక్షణకు ప్రత్యేకంగా లేటెస్ట్ ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బందిని నియమించారు. ఈ గోశాలలో రోజుకు నాలుగు వేల లీటర్ల వరకు పాలు ఉత్పత్తి అవుతున్నట్టు తెలుస్తోంది. టీటీడీకి చాలా మంది భక్తులు భారీగా విరాళాలు ఇస్తుంటారు. కొందరు నగదు రూపంలో మరికొందరు ఆభరణాల రూపంలో ఇంకొందరు భూముల రూపంలో విరాళాలు ఇస్తుంటారు. మరికొందరు భక్తులు గోవులను కూడా స్వామికి సమర్పిస్తుంటారు. టీటీడీకి ఆవులను దానం చేయడానికి ఓ ప్రక్రియ ఉంటుంది. హుండీలో డబ్బులు వేసినంత ఈజీగా ఇది ఉండదు. మీరు అవును దానం చేయాలంటే ముందుగా టీటీడీ కాల్ సెంటర్ 0877-22777777 నెంబర్‌కు ఫోన్ చేయాల్సి ఉంటుంది. వారికి పూర్తి వివరాలు చెప్పి అపాయింట్మెంట్ తీసుకోవాలి. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ లేదా టీటీడీ అధికారులను సంప్రదించవచ్చు. లేకుంటే శ్రీ వెంకటేశ్వర గోసంరక్షణ ట్రస్ట్ ను కూడా సంప్రదించి ఆవులు దానం చేయవచ్చు. టీటీడీ తీసుకొచ్చిన గోవింద తిరుపతి తిరుమల యాప్ ద్వారా కూడా వివరాలు పొందుపరిచి గోవులను దానం చేయవచ్చు. ఇలా అపాయింట్మెంట్ తీసుకున్న తర్వాత మీరు దానం చేయాలనుకునే ఆవును గోశాలకు తరలించాలి. ఇలా తరలించిన ఆవులకు అక్కడి అధికారులు రకరకాల పరీక్షలు చేస్తారు. బ్రూసెల్లోసిస్ పరీక్షల్లో నెగటివ్ వచ్చే ఆవు ఆరోగ్యంగా ఉంటేనే స్వీకరిస్తారు. అందులోనీ దేశీయ జాతి ఆవులను మాత్రమే దానంగా స్వీకరిస్తారు. గోవులతోపాటు నగదు విరాళం ఇచ్చే వాళ్లకు గోకులాష్టమిరోజున గోపూజలో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. ప్రత్యేక దర్శనం కూడా ఉంటుంది. తిరుమల స్వామి వారికి రెగ్యులర్‌గా జరిగే పూజల్లో ఈ గోశాల నుంచి ఉత్పత్తి అయ్యే పదార్థాలనే ఎక్కువగా వాడుతుంటారు. తిరుమల గోశాల నుంచి వచ్చే పంచగవ్వ ఉత్పత్తులను నమామి గోవింద పేరుతో విక్రయిస్తున్నారు.

# మరో వివాదంలో దువ్వాడ



**శ్రీకాకుళం, ఏప్రిల్ 18, పెన్ పవర్:** సిక్కోలు రాజకీయాల్లో దువ్వాడ శ్రీనివాస్ రూటే సెపరేటు. వైసీపీ నేతగా ఉన్న ఆయన రోజుకో వివాదంలో చిక్కుకుంటూ పాలిటిక్స్ లో హాట్ టాపిగ్గా మారుతున్నారు. ఇప్పటికే కుటుంబ వివాదంలో చిక్కుకొని రాష్ట్ర వ్యాప్తంగా పెను దుమారమే రేపారు. అది కాస్తా సర్ధుమనిగిందకునేలోపే తాజాగా ఆయన తీసుకున్న డాక్టరేట్ పెద్ద దుమారమే రేపింది.ఊరు పేరు లేని యూనివర్శిటి, యూజీసీ అనుమతి లేని యూనివర్శిటి నుండి డాక్టరేట్ తీసుకున్నారంటూ ఆయన ప్రత్యర్థులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోలింగ్ చేశారట. ఆ వివాదం ముగిసేలోపే ఆయన ఇంటికి పవర్ కట్ మరో వివాదంగా మారింది. దువ్వాడ శ్రీనివాస్ ఇంటి కరెంట్ బిల్లులు కట్టలేదని పవర్ కట్ చేశారట విద్యుత్ శాఖ అధికారులు. దీంతో ఆ అధికారికి ఫోన్ చేసిన దువ్వాడ..నోటికి ఎంత వస్తే అంతలా మాట్లాడారంటా. దళిత అధికారిపై ఇలా దుర్భాషలేంటంటూ లీకైన ఆడియో ఇప్పుడు వైరల్ గా మారింది.ఇలా దువ్వాడ ఏం చేసినా అది వివాదాలకు, కాంట్రవర్సీలకు దారి తీస్తుండటం ఇటు వైసిపి అధిష్టానానికే కాదు అటు ఆయన అనుచరులకు సైతం మింగుడు పడటంలేదట. దువ్వాడను నిత్యం వివాదాలు వెంటాడుతుండడంతో పార్టీ అధిష్టానం కూడా ఆయనపై చర్యలకు దిగుతోంది.కుటుంబ వివాదంతో పార్టీకి భారీగా డ్యామేజి అవుతుందని భావించిన వైసిపి ఆయన్ని టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతల నుంచి ఇటీవల తప్పించింది. ఆ బాధ్యతలను%ౌా%ఇటీవల ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన పేరాడ తిలక్ కి అప్పగించారు. దీంతో అప్పటి నుండి దువ్వాడ శ్రీనివాస్ పార్టీకి అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారట. పార్టీ కార్యక్రమాలకు పిలుపునిచ్చినా కూడా వాటికి దూరంగా ఉంటూ సొంత వ్యవహారాలనే చక్కబెట్టుకుంటున్నారంట.అంతేకాదు దువ్వాడ భార్య వాణి సైతం దువ్వాడకు చెక్ పెట్టేందుకు టెక్కలి వైసీపీ ఇంచార్జ్ పేరాడ తిలక్ తో కలిసి పనిచేస్తున్నారంట. ఓ వైపు కుటుంబ వివాదాలు..మరో వైపు వరుసగా చుట్టుముడుతున్న కాంట్రవర్శిలు..ఇలా దువ్వాడకు ముందు నుయ్యి..వెనక గొయ్యిలా మారిందంటున్నారు ఆయన కేడర్. వరుస వివాదాలు వెంటాడుతున్న దువ్వాడ ప్రస్తుతం తన సహచరి దివ్వల మాదురితో కలిసి వస్త్ర వ్యాపారాన్ని ప్రారంభించారంట. అక్కడ బిజిగా ఉంటూనే కాంట్రవర్శిలకు మాత్రం కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తూనే ఉన్నారు దువ్వాడ శ్రీనివాస్.

## ఇప్పటికే ఓటమి బాధలో ఉన్నామంటే మళ్లీ ఇదొకటి:

# IPL వదిలి వెళ్లిపోతున్న కమిన్స్..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 18లో అంచనాల మేర రాణించడంలో విఫలమైన సన్?రైజర్స్ హైదరాద్?కు మరో షాక్ తగలనుందా..? వరుస ఓటముల బాధలో ఉన్న జట్టును వీడి కెప్టెన్ కమిన్స్ మధ్యలోనే వెళ్లిపోతున్నాడా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇందుకు కారణం కమిన్స్ భార్య రెబెకా సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్టే. గురువారం (ఏప్రిల్ 17) వాంఖడే స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్, ఎస్ఆర్?హెచ్ తలపడ్డాయి. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో విఫలమైన హైదరాబాద్ ఈ మ్యాచులో ఓటమి పాలైంది. ఈ మ్యాచ్ అనంతరం కమిన్స్ భార్య రెబెకా ఎయిర్?పోర్టులో రెండు ఫోటోలను షేర్ చేసింది. అందులో ఒకటి లగేజ్ కాగా.. మరొకటి కమిన్స్?తో కలిసి ఉన్న ఫొటో. "గుడ్ బై ఇండియా. ఈ అందమైన దేశాన్ని సందర్శించడం మాకు చాలా ఇష్టం" అని ఈ ఫొటోకు ట్యాగ్ లైన్ రాసుకొచ్చింది. ఈ ఫొటో చూసిన ఎస్ఆర్?హెచ్ అభిమానుల్లో గందరగోళం మొదలైంది. కెప్టెన్ కమిన్స్ ఐపీఎల్ వదిలి సొంత దేశానికి వెళ్తున్నాడా అని అనుమానపడుతున్నారు. దాదాపు ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకున్న హైదరాబాద్?కు కెప్టెన్ కమిన్స్ మధ్యలో వెళ్లడం మరో ఎదురు దెబ్బేనని ఫ్యాన్స్ బాధపడుతున్నారు.ద అయితే.. ఎస్ఆర్ హెచ్ తమ తదుపరి మ్యాచ్? ఏప్రిల్ 23న ఆడనుంది. దీంతో వారం రోజుల గ్యాప్ వచ్చింది. ఈ వన్ వీక్ హాలీ డే కోసమే కమిన్స్ వెళ్లి ఉండవచ్చని టాక్. ఐపీఎల్ లేదా హైదరాబాద్ ఫ్రాంచైజీ ఇప్పటివరకు కమిన్స్ టోర్నీ నుంచి వైదొలగడం గురించి ఎటువంటి ప్రకటన చేయలేదు.

దీంతో కమిన్స్ ఆడుతాడా..? లేదా..? అన్న దానిపై సస్పెన్స్ నెలకొంది. ఇక, కమిన్స్ కెప్టెన్సీలో ఇప్పటి వరకు ఏడు మ్యాచులు ఆడిన ఎస్ఆర్ హెచ్ కేవలం రెండు విజయాలు మాత్రమే సాధించి.. ఐదు గేముల్లో ఓటమి పాలైంది. అటు కెప్టెన్సీ.. ఇటు బౌలింగ్ రెండు విభాగాల్లో కమిన్స్ అంచనాలను అందుకోలేకపోతున్నాడు. ఈ సీజన్‌లో కమ్మిన్స్ ఇప్పటివరకు 7 మ్యాచుల్లో 10.22 ఎకానమీతో కేవలం 7 వికెట్లు మాత్రమే పడగొట్టి తన స్థాయిదగ్గ ప్రదర్శన చేయడం లేదు. అయితే.. కమ్మిన్స్ %ఖూ% 2025 తర్వాత తన దేశం తరుపున ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడాల్సి ఉంది. ఎలాగూ ఈ సీజన్లో ఎస్ఆర్?హెచ్ ప్లే ఆఫ్స్?కు చేరుకోవడం కష్టమే. సో.. మధ్యలోనే ఐపీఎల్ వీడి వెళ్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# జూనియర్ ఏబీడీ వచ్చేస్తున్నాడు.. చెన్నై జట్టులోకి విధ్వంసకర ప్లేయర్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 18 ఎడిషన్?లో దారుణంగా విఫలమవుతోన్న చెన్నై సూపర్ కింగ్స్ జట్టు అభిమానులకు ఓ గుడ్ న్యూస్. జూనియర్ ఏబీ డివిలియర్స్?గా పేరుగాంచిన దక్షిణాఫ్రికా యంగ్ ప్లేయర్ డెవాల్డ్ బ్రెవిస్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో చేరాడు. పేసర్ గుర్జప్నీత్ సింగ్ స్థానంలో డెవాల్డ్ బ్రెవిస్?ను తీసుకుంది చెన్నై. సోషల్ మీడియా వేదికగా శుక్రవారం (ఏప్రిల్ 18) ఈ విషయాన్ని చెన్నై అఫిషియల్?గా అనౌన్స్ చేసింది. ఫైర్ పవర్?ను జట్టులోకి తీసుకువస్తున్నట్లు ట్వీట్ చేసింది. డెవాల్డ్ బ్రెవిస్ కూడా తన సోషల్ మీడియా అకౌంట్లో ఎల్లో కలర్ (సీఎస్కే జెర్సీ కలర్)ను షేర్ చేసి చెన్నై జట్టులో భాగంగా కాబోతున్నట్లు వెల్లడించాడు.

తమిళనాడుకు చెందిన ఎడమచేతి వాటం పేసర్ గుర్జప్నీత్ సింగ్?ను మెగా వేలంలో సీఎస్కే రూ. 2.20 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే.. అనివార్య కారణాల వల్ల అతడు ఐపీఎల్ కు దూరం కావడంతో అతడి స్థానంలో డెవాల్డ్ బ్రెవిస్?ను తీసుకుంది చెన్నై. ఐపీఎల్ నిబంధనల ప్రకారం ఒక్క జట్టు 8 మంది విదేశీ ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు. చెన్నై జట్టులో ప్రస్తుతం ఏడుగురు ఫారెన్ ప్లేయర్స్ ఉన్నారు. మరొకరిని తీసుకునే వెసులుబాటు ఉండటంతో డెవాల్డ్ బ్రెవిస్ తీసుకుంది చెన్నై. ఒక వైపు వరుస ఓటములు, మరోవైపు ఫామ్ లో ఉన్న కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ గాయం కారణంగా టోర్నీకి దూరం కావడం చెన్నైకు దెబ్బ మీద దెబ్బగా మారింది. ఈ తరుణంలో విధ్వంసకర ప్లేయర్, జూనియర్ ఏబీడీ డెవాల్డ్ బ్రెవిస్ జట్టులోకి రావడం చెన్నైకి కాస్తా రిలీఫేనని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వరుస ఓటములతో ఢీలాపడ్డ సీఎస్కేను డెవాల్డ్ బ్రెవిస్ ఏ మేరకు ఆదుకుంటాడు చూడాలి మరీ. ఇక.. ఈ సీజన్‌లో ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో కేవలం రెండింటిలో మాత్రమే గెలిచి పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉంది సీఎస్కే.




**బ్రెవిస్ ఐపీఎల్ కెరీర్:**

లాస్ట్ రెండు సీజన్లలో ఐపీఎల్?లోనే మోస్ట్ సక్సెస్ ఫుల్ టీముల్లో ఒకటైన ముంబై ఇండియన్స్ తరుఫున ఆడాడు డెవాల్డ్ బ్రెవిస్. ఐపీఎల్ లో మొత్తం 10 మ్యాచులు ఆడిన బ్రెవిస్.. 133.72 స్ట్రైక్ రేట్‌తో 230 పరుగులు చేశాడు. అంచనాల మేర రాణించకపోవడంతో ముంబై బ్రెవిస్ ను రిటైన్ చేసుకోకుండా మెగా వేలానికి వదిలేసింది. అయితే.. మెగా వేలంలో అనూహ్యంగా ఈ 21 ఏళ్ల డేరింగ్ అండ్ డాషింగ్ బ్యాటర్?ను ఏ ఫ్రాంఛైజ్ కొనుగోలు చేయకపోవడంతో అన్ సోల్డ్?గా మిగిలిపోయాడు. ప్రస్తుతం చెన్నై మిడిలార్డర్ బలహీనంగా మారడంతో బ్రెవిస్ ను రూ. 2.20 కోట్లకు చెన్నై జట్టులోకి తీసుకుంది. సీఎస్కే తరుపున బ్రెవిస్ మూడో స్థానంలో బ్యాటింగ్?కు వచ్చే అవకాశం ఉంది.

# సంజు.. నువ్వు సీఎస్కేకు వచ్చేయ్: ఫ్యాన్స్ కామెంట్స్

**హైదరాబాద్ పెన్ పవర్:** రాజస్థాన్ రాయల్స్ కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ సంజుశాంసన్‌ల మధ్య విభేదాలు తలెత్తినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. దీనికి కారణం సూపర్ ఓవర్ ఫలితమని తెలుస్తోంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో తొలి సూపర్ ఓవర్ రాజస్థాన్ రాయల్స్ – ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌పై ఢిల్లీ విజయం సాధించింది. ఇదే కారణమని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. సంజు శాంసన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ )కు వచ్చేయమని సూచనలు చేశారు. అసలేం జరిగిందంటే?ఢిల్లీతో సూపర్ ఓవర్‌లో బ్యాటింగ్‌కు రియాన్ పరాగ్, షిమ్రోన్ హెట్‌మయెర్ వచ్చారు. యశస్వి జైస్వాల్‌ను రెండో వికెట్‌గా పంపించారు. సాధారణంగా సంజుశాంసన్ ఓపెనర్‌గా వస్తాడు. కానీ పక్కటెముకల నొప్పి కారణంగా సంజు బరిలోకి దిగలేదు. ఢిల్లీ బౌలర్ మిచెల్ స్టార్క్ బౌలింగ్ వేశాడు. సూపర్ ఓవర్‌కు ముందు కోచ్ ద్రవిడ్ (%ఝుష్ట్రబశ్రీ ఐతీఝఙఱఱం%) తన జట్టు సభ్యులతో మాట్లాడుతూ కనిపించాడు. కెప్టెన్ సంజు (%ఝఖఅయబ ాఝఎంశీఅ%) మాత్రం డగౌట్‌కు కాస్త దగ్గరగా ఉన్నాడు. దగ్గరకు రమ్మని సంజును ఆహ్వానించినా.. వెళ్లలేదు. అతడిని బ్యాటింగ్‌కు వద్దనుకొని మేనేజ్‌మెంట్ భావించిందని.. అందుకే, సంజు డిస్కషన్ వద్దకు వెళ్లలేదని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. దీంతో అభిమానులు సంజును కెప్టెన్సీని వదిలేయమని సూచించడంతోపాటు జట్టును మారిపోవాలని కోరారు.




**"ద్రవిడ్‌తో సంజు శాంసన్‌కు ఎప్పుడూ సమస్యగానే ఉన్నట్లుంది. భారత జట్టులో ఉన్నప్పుడూ ఇదే పరిస్థితి"**

"సంజు ఫ్రాంచైజీని వదిలేయ్. అక్కడ విలువ లేనప్పుడు ఉండటం వృథా. సీఎస్కే తరఫున మేం ఆహ్వానిస్తున్నాం. ఇక్కడ నీకు మంచి భవిష్యత్తు ఉంటుంది"

"వీరి మధ్య ఏదో లడాయి ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. మేనేజ్‌మెంట్ సంజును పట్టించుకోవడం లేదు. ఆ విషయం ఢిల్లీతో జరిగిన మ్యాచ్‌లో స్పష్టంగా కనిపించింది"

"కెప్టెన్ నిర్ణయం ఏంటనేది మేనేజ్‌మెంట్‌కు అవసరం లేదనుకుంటా. రియాన్‌ను ఎప్పుడు హైలైట్ చేద్దామా? అనే ఉద్దేశం కనిపిస్తోంది. సంజు ఆలోచనలను కూడా పట్టించుకోకపోవడం దారుణం""రాజస్థాన్ జట్టులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడానికి ప్రధాన కారణం రియాన్ పరాగ్. కెప్టెన్సీ కోసమే ఇదంతా డ్రామా జరుగుతోంది. మేమంతా సంజుశాంసన్ వెనకే ఉంటాం. రాజస్థాన్‌ను విజయవంతంగా నడిపిస్తోన్న కెప్టెన్ సంజును పట్టించుకోకపోవడం సరికాదు"

# కృతి షెట్టి.. డెనిమ్ స్కర్ట్ లో హీటెక్కించేచేసిందిగా..

టాలెంట్ తో పాటు గ్లామర్, స్టైల్ పరంగా కూడా కృతి షెట్టి ఎప్పుడూ ఫ్రంట్‌లోనే ఉంటుంది. 'ఉప్పెన' సినిమాతో తెలుగు ప్రేక్షకుల మనసు దోచిన ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు తన లేటెస్ట్ లుక్‌తో మరోసారి సోషల్ మీడియాలో ఫుల్ అటెన్షన్ దక్కించుకుంది. ఓ బ్రాండెడ్ హూడీ, షార్ట్ డెనిమ్ స్కర్ట్, స్టయిలిష్ యెల్లో షూస్ లో కృతి ఇచ్చిన స్టన్నింగ్ పోస్టులు ట్రెండింగ్‌లోకి వచ్చాయి.ఇన్‌డోర్ లో సాఫ్ట్ లైట్ ఎఫెక్ట్ తో తీసిన ఈ ఫోటోలు.. కృతి ఫ్యాషన్ సెన్స్ ఎంత మోర్డన్‌గా మారిందో చూపిస్తున్నాయి. ఆమె వేసుకున్న క్రీమ్ కలర్ హూడీపై ఉన్న డిజైన్, హెయిర్ స్టైల్, అలాగే జీన్స్ షార్ట్‌పై వేసుకున్న పోజ్ లు ఫ్యాన్స్ కి కొత్తగా అనిపించాయి. ముఖ్యంగా మినిమల్ మేకప్ లోనూ ఆమె ఫేస్ గ్లో, ఎక్స్‌ప్రెషన్స్ అసలు మిస్ కాలేదని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.కృతి ఈ ఫోటోషూట్ ద్వారా ప్రముఖ బ్రాండ్ కి ప్రమోట్ చేస్తోంది. ఇది కృతి కెరీర్ లో బ్రాండింగ్ పరంగా మరో ముందడుగుగా భావించవచ్చు. ఇక ఉప్పెన అనంతరం అమ్మడు అవకాశాలు బాగానే అందుకున్నా హిట్స్ అయితే పెద్దగా రాలేదు. ఇక సక్సెస్ లేకున్నా ఫ్యాషన్ రంగంలో కూడా బ్రాండ్ అంబాసిడర్‌గా అడుగులు వేస్తోంది.ఇటీవల కృతి తక్కువ సినిమాలు చేస్తోందన్న కామెంట్లు వచ్చినా.. ఆమె ఫొటోషూట్లు మాత్రం నిత్యం హైలైట్ అవుతున్నాయి. ఈ లేటెస్ట్ లుక్ చూసినవాళ్లంతా.. "ఫ్యాషన్ కి న్యూ డెఫినిషన్ ఇచ్చింది కృతి షెట్టి" అంటూ కామెంట్లు పెడుతున్నారు. అంతే కాదు, "ఈ యంగ్ హీరోయిన్‌ను త్వరలో మల్టీలాంగ్వేజ్ ప్రాజెక్ట్స్‌లో చూసే అవకాశాలు ఉన్నాయంటూ" టాక్ వినిపిస్తోంది.కృతి ఫొటోలు నెటిజన్లను ఎంతగా ఆకట్టుకున్నాయో ఆమె పెట్టిన క్యాప్షన్ కూడా అంతే ఆకర్షణీయంగా ఉంది "మీరు ఆకర్షించాలనుకునే శక్తిగా ఉండండి.". మొత్తానికి స్పోర్టీ లుక్‌లో కృతి షెట్టి.. మరోసారి ట్రెండింగ్ స్టైల్ ఐకాన్‌గా ముద్ర వేసిందనడంలో సందేహమే లేదు. మరి అమ్మడికి రానున్న రోజుల్లో ఎలాంటి అవకాశాలు అందుతాయో చూడాలి.

**లైట్ శారీలో రూహీ సింగ్ ఫ్యాషన్ ఎరాను బయటకు తీసుకొచ్చింది**



**కేథరీన్ త్రెసా యూత్‌ఫుల్ వైబ్‌ని చంపింది**






On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com